

నీ ధ్యేయంలో నువ్వు నెగ్గాలంటే నీకు ఏకాగ్రచిత్తంతో కూడిన అంకితభావం ఉండాలి

- ఏపీజే అబ్దుల్ కలాం

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.


మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 87 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (27-03-2022) | పేజీలు : 8

## నేతాజీ అస్థికలు భారత దేశానికి తీసుకురావాలి

- అదే నా కోరిక
- దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరి కోరికా అదే
- రెంకోజీ టెంపుల్లో ఉన్న అస్తికలు ఎర్రకోటలో ఉంచాలి
- అందరిలో నేతాజీ స్ఫూర్తి నింపాలి
- ఈ సభ నుంచి దేశం మొత్తం మాట్లాడుకునేలా పిలుపునిస్తున్నా... మీ మొబైల్ ఫోన్లకు పని చెప్పండి
- బ్రింగ్ బ్యాక్ నేతాజీ యాషెస్, రెంకోజీ టూ రెడ్ ఫోర్ట్ హ్యాష్ ట్యాగ్ లు సంధించండి
- ప్రభుత్వాధినేతలు, రాజకీయ నాయకుల మీద ఒత్తిడి తెద్దాం
- అక్రమాలు అన్యాయాలు చేసిన వారికి స్మారకాలు కడతారు... ఊరేగిస్తారు.
- జాతిలో చైతన్యం నింపిన వ్యక్తిని పట్టించుకోరా?
- నేతాజీ కోసం నిలబడమని అడుగుతున్నా
- నేతాజీ పుస్తక సమీక్ష సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్




**హైదరాబాద్, (జనస్వరం) :** నేతాజీ అస్తికలు తిరిగి భారత దేశానికి తీసుకురావాలన్నదే నా కోరిక... దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరి కోరిక అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జపాన్ దేశంలోని రెంకోజీ టెంపుల్లో ఉండిపోయిన ఆయన అస్థికలు రెడ్ ఫోర్ట్లో పెట్టాలని, దానిపై భారత మువ్వన్నెల జెండా ఎగరాలని డిమాండ్ చేశారు. అది చూసి ఆయన ఆత్మ శాంతించాలన్నారు. అది మనందరిలో నేతాజీ సుబాష్ చంద్రబోస్ స్ఫూర్తిని నింపాలన్నారు. అందుకోసం ఈ సభ నుంచి దేశం మొత్తం మాట్లాడుకునేలా... నేతాజీ తాలూకు అస్తికలు తిరిగి దేశానికి తెప్పించేందుకు ప్రభుత్వాధినేతల మీద, రాజకీయ నాయకుల మీద ఒత్తిడి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందరం ఒక మాట మీద ఉండి ఒత్తిడి తీసుకురాకపోతే ఉదాసీనత నిండిన వ్యక్తుల్లో చలనం రాదన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదిక నుంచే మనం ఆ పోరాటాన్ని మొదలుపెడదాం. అది ఒక రోజు దేశం మొత్తం విస్తరించాలి... నేతాజీ అస్థికలు భారతదేశంలోకి రావాలి... మనం ఆయనకు సెల్యూట్ చేయాలన్నారు. అందుకోసం బ్రింగ్ బ్యాక్ నేతాజీ యాషెస్, రెంకోజీ టూ రెడ్ ఫోర్ట్ అనే హ్యాష్ ట్యాగ్లు రూపొందించారు. గురువారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సిలెన్స్ ఆధ్వర్యంలో ఎం.వి.ఆర్.శాస్త్రి రాసిన నేతాజీ గ్రంథం సమీక్ష కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ కోసం టోక్యో వెళ్లినప్పుడు నాడు పాస్పోర్ట్ ఆఫీసర్గా ఉన్న రాజశేఖర్ ఒక చోటుకు తీసుకువెళ్లారు. మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్తికలు, ఉన్న రెంకోజీ టెంపుల్ అది. నేతాజీ అస్తికలు భద్రపరిచిన ఆయన కుమార్తె అక్కడ ఉన్నారు. ఆమె నేతాజీ అస్తికలు చూపిస్తే నా హృదయం ద్రవించుకుపోయింది. మన దేశంలో అక్రమాలు, అన్యాయాలు చేసిన వారికి పెద్ద పెద్ద స్మారకాలు కడతారు. చనిపోతే పెద్ద పెద్ద ఊరేగింపులు చేస్తారు. ఇలాంటి మహానుభావుడు ఇంతటి చైతన్యం కలిగించిన వ్యక్తి ఎందుకు దిక్కు లేకుండా అయిపోయారని అనుకున్నా. అక్కడ ఉన్న పుస్తకంలో ఒక మాట రాశాను. నేతాజీ అస్తికలు ఒక రోజు భారత దేశంలోకి తీసుకురావాలని రాశాను. ఈ విషయాన్ని ఇంత వరకు ఎవరితో పంచుకో లేదు. ఇది యాదృచ్ఛికమే కావచ్చు. కానీ అది నేతాజీ పిలుపు. అస్థికలు ఆయనవో కాదో పరీక్షించాలనుకుంటే ఈ రోజు డీఎన్ఏ పరీక్షలు ఎన్నో వచ్చాయి. మరి ఎందుకు తీసుకురారు అన్నది ఓ సగటు భారతీయుడిగా నా ఆవేదన. ఆ అస్తికలు చూస్తే నిజంగా ఏడుపు వచ్చింది. జపనీస్ సంస్కృతిలో భాగంగా పూర్వీకుల అస్తికలు దేవుడి గుడిలో భద్రపరుస్తారు.

3

## మహిళా సాధికారత, ఆర్థికాభివృద్ధే జనసేన లక్ష్యం

- ఆర్థికంగా వెనకబడ్డ మహిళలకు ఏడాదికి లక్ష ఆదాయం వచ్చేలా వీరమహిళ విభాగం కృషి చేయాలి
- పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాకో గ్రామం
- మహిళా ప్రాంతీయ కమిటీలతో టెలికాన్ఫరెన్సులో పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** మహిళా సాధికారత, ఆర్దిక అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా జనసేన పార్టీ కృషి చేస్తోందని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు మహిళా శక్తిని మరింత ముందుకు తీసుకెళ్లలా కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతుందని వివరించారు. ప్రతి జిల్లాలో మహిళలకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తామని, క్షేత్ర స్థాయిలో నిస్వార్థంగా పనిచేసి వీర మహిళలకు, కమిటీల్లో పెద్దపీట వేస్తామని. చెప్పారు. వీరమహిళ విభాగం ప్రాంతీయ. కమిటీలతో శుక్రవారం ఉదయం: టెలీ కాన్పరెన్స్ నిర్వహించారు. పార్టీ పరంగా చేయనున్న భవిష్యత్తు కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గ్రామీణ భారతదేశంలో ఇప్పటికీ 70 నుంచి 80 శాతం మంది మహిళలు వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్నారు. శ్రమను ఎక్కువగా ధారపోసేది వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పనుల్లోనే. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా, కష్టాలకు ఓర్చి, కన్నీటిని దిగమింగి కన్నబిడ్డల చదువుల కోసం ఆరుగాలం కష్టపడుతుంటారు. పొదుపు సంఘాల ద్వారా రుణాలు తీసుకొని వాటిని రంచనుగా చెల్లించడంలోనూ మన రాష్ట్ర మహిళ లదే రికార్డు



**అర్గానిక్ ఫార్మింగ్, గ్రీన్హౌస్ వంటి పథకాలను ప్రోత్సహించండి :** మహిళ అభ్యున్నతికి జనసేన పార్టీ వీర మహిళ విభాగం కృషి చేయాలి. ఇందులో భాగంగా గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన

2



## నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి విజయవంతం

- భారీగా తరలివచ్చిన జనసేన నాయకులు
- సంఘీభావం తెలిపిన ప్రజలు, చిరు వ్యాపారులు

**అనంతపురం, (జనస్వరం) :** నగర ప్రజల జీవన ప్రమాణాలను విస్మరించి పెంచిన ఆస్తి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆదేశాలు మేరకు నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన నగరపాలక సంస్థ ముట్టడి విజయవంతం అయింది. జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో నగర ప్రజలు, చిరు వ్యాపారులు, తోపుడు బండి వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పన్నులు చెల్లింపునకు జనసేన పార్టీ వ్యతిరేకం కాదు. అయితే గత రెండు సంవత్సరాలుగా కరోనా నేపథ్యంలో అనంత నగర ప్రజల ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయి. ఇలాంటి తరుణంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజలపై పన్ను, వడ్డీ భారాన్ని మోపడాన్ని జనసేనపార్టీ తరపున వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆస్తి విలువ ఆధారిత విలువ పన్నును తగ్గించాలన్నారు. పన్ను పై వడ్డీని ఒక రూపాయి లోపు పరిమితం చేయాలన్నారు.

2



## సాయినగర్ కాలనీలో తాగునీటి కష్టాలు


- నీళ్ల బిందె నిండాలంటే నీరసించి పోవాల్సి వస్తుంది
- ఉపాధి లేక వలసలు వెళుతుంటే యంత్రాలతో ఉపాధి పనులు
- పత్తికొండ నియోజకవర్గ సమస్యలపై జనసేన పార్టీ రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కమిటీ సభ్యురాలు జావాజి రేఖ
- జనసేనపార్టీ రాష్ట్ర మహిళా సాధికారత ఛైర్మన్ రేఖగౌడ్

**మద్దికెర, (జనస్వరం) :** తాగునీటి కోసం సాయి నగర్ కాలనీ ప్రజల అవస్థలు పడుతున్నారని జనసేన పార్టీ రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కమిటీ సభ్యురాలు, రాష్ట్ర మహిళా సాధికారత ఛైర్మన్ జావాజి రేఖ అన్నారు. స్థానిక మద్దికెరలో జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గ నాయకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కమిటీ సభ్యురాలు జవాజి రేఖ మాట్లాడుతూ మద్దికెరలో సాయి నగర్ కాలనీలో నీళ్ల బిందె నిండాలంటే నీరసించి పోవాల్సి వస్తుందన్నారు. సుమారు ఐదు వందల కుటుంబాలు నివసించే కాలనీ నీటి సమస్యపై స్థానిక అధికారాలు, ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మహిళలు నీళ్లు తెచ్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మహిళా ఎమ్మెల్యే ఉండి కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఉపాధి లేక పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సుగ్గికి గుంటూరు, బళ్ళారి, బెంగుళూర్, హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళుతుంటే తుగ్గలి మండలం పెండేకల్లులోని బుగ్గానికుంటలో కూలీలతో చేయించాల్సిన

2

# ఓటు హక్కు ఎవరిది..? పౌరుడిదా లేక డబ్బుదా..?

## ఎడిటోరియల్




ప్రతి ఒక్క ఓటు భారత పౌరుడి ధర్మ ఆయుధం. ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించింది. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. జాతి, మత, ప్రాంత, బేధాలు లేకుండా ప్రతి ఒక్క పౌరులకు భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పిస్తున్నది. ఓటు రూపంలో ప్రజలకు మేలుచేసే సమర్ధులనే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొనే గొప్ప అవకాశాన్ని రాజ్యంగం కల్పించింది. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా పవిత్రమైనది. ప్రతి ఓటు శాస్త్ర సమ్మతమైన సమాజాభివృద్ధికి మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు నీ ఓటు గొప్ప ఆయు ధం. ఓటు హక్కు మన జన్మ హక్కు అని ప్రతి ఒక్కరు స్పష్టంగా తెలుసుకోవాలి.

**ఓటుకు నోటు – నోటుకు ఓటు :**

ప్రస్తుత ప్రజాస్వామ్య పరిస్థితి, ఓటుకు నోటు తీసుకొని అభ్యర్థి నీచుడైన కోట్ల రూపాయిలు డబ్బు ఉంటే చాలు. ఎన్నికల్లో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ఓటు కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తు న్నారు. నోటుకు నోరెళ్ళబెట్టుకొని ఓటు వేసి నోరుమెదప లేని పరిస్థితుల్లో కృంగిపోతున్నాము. నోటు అనే నాణ్యాన్ని ప్రజలకు పంచి, బలహీనపరిచి, గెలుపును పటిష్ఠం చేసుకొంటున్నారు. కొన్ని పార్టీలు నోటుని నినాదంగా ఏర్పరచు కొని, ఓటుని వాళ్ళకి అనుగుణంగా మార్చుకొనే స్థితిలో కొంత మంది ప్రజాప్రతినిధులు మన ప్రజాస్వామ్యంలో ఉన్నారు. నోటుకు ఓటు వేసి ప్రశ్నించే హక్కుని కోల్పోతున్నాము. ఓటుకు నోటు తీసుకొని అర్హత లేని వాళ్ళని గెలిపించడం న్యాయమా ? డబ్బుకు అమ్ముడుపోయి అవినీతి, కుళ్లు రాజకీయాలను ప్రోత్సహించడం ధర్మమా? ఓటుకు నోటు ఇస్తే పాలకుడు నేరస్తుడైన, కామాంధుడైనా నాయకునిగా ఎన్నుకుంటే, నీతి, నిజాయితీ, న్యాయం, ధర్మం గురించి ఏం ఎరుకా... వాంఛ, ద్రోహం, వెన్నుపోటు రాజకీయాలను అణిచివేయాలంటే నీ ఓటు హక్కుని, నోటుకు లొంగి నీచులకి కాకుండా నిజమైన పాలకుడికి ఓటు వేసి గెలిపించుకో. ప్రజలను పాలించే ప్రజానాయకుడిని ఎన్నుకో. అనగా ఒక వ్యవస్థ నిర్మించడానికైనా, కూల్చడానికైనా సామాన్య ప్రజానీకంలో ఉన్న ఏకైక ఆయుధం 'ఓటు హక్కు'.

ధన బలం, అధికార బలంతో పరిపాలనను హస్తగతం చేసుకొని, చట్టసభల్లో వెళ్లి ప్రగతి శీల చట్టాలకు పాతరేసి భారత రాజ్యాంగను సంక్షోభంలోకి నెట్టడం జరుగుతుంది. వీళ్ళ దాహానికి ధనిక, పేద ప్రజలు దరిద్రములోనే కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని రాజకీయ నేతలు డబ్బుని ఎరగా వేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. దౌర్భాగ్యం.. దీనికి ముల కారణం ఓటుకు నోటు తీసుకొని నీచున్ని నాయకుడిగా, పాలకుడిగా ఎన్నుకోవడం. కులము, మతము, వర్గం అనే తారతామ్యాలతో ప్రజలు కృంగిపోతున్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలే కొలమానం. తమ ఆకాంక్షలను నెరవేర్చని ప్రభుత్వాలను ఓడించే హక్కు రాజ్యాంగం ప్రజలకు కల్పించింది. "ఓటు హక్కు నోటు హక్కుగా" అనుకొని మూర్ఖుడుని ప్రజానాయకుడిగా ముందజలో నిలబెట్టకు. నాయకుడు నలుగురిలో మెలగాలి గానీ నందనవంలో కాదు.

**నోటుకు లొంగకు – ఓటును మింగకు :**

భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నీ వంతు కర్తవ్యాన్ని గుర్తించి ఉన్నతంగా సమాజం కోసం ఆలోచించే నాయకున్ని ఎన్నుకో. ఓటు హక్కు పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యానికి దిక్సూచి ఓటు వినియోగించుకోవటం ప్రధాన కర్తవ్యం. ప్రతి మనిషి తమ కర్తవ్యాన్ని గుర్తిస్తే, మార్పు మొదలు. పూర్వ చరిత్రను పరిగణనలోకి తీసుకొని ఓటు వేయాలి.

ఎటువంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటర్లు చైతన్యంతో వ్యవహ రించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించబ డుతుంది. ఓటు వేయడం అంటే భారతదేశంలో రాజ్యాంగం ప్రకారం ఏర్పాటయ్యే ప్రభుత్వ వ్యవస్థ ఏ విధంగా ఉండాలో నిర్ణయించుకునే అధికారం ప్రతి పౌరుడికి ఓటు హక్కు ద్వారా సంక్రమిం చింది. ఓటరు నిర్భయంగా, ప్రశాంతంగా, ఏకాం తంగా నోటుకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

ఎన్నికలు ఎప్పుడు జరిగినా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఓటు హక్కునీ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి. ఓటు హక్కును నిర్భయంగా, నిజాయితీగా పొందుపర్చాలి.

**"ఓటు హక్కు మన జన్మ హక్కు"**

written by
ట్విట్టర్ : @gounder_ramya

## మహిళా సాధికారత, ఆర్థికాభివృద్ధే జనసేన లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

మహిళలను గుర్తించి వారికి అన్ని రకాలుగా సాయపడుతూ స్వశక్తితో నిలబడే విధంగా కృషి చేయాలి. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అల్లానిక్ ఫార్మింగ్, పూలు, కూరగాయల పెంపకం, గ్రీన్ హౌస్ ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఏడాది వారికి రూ. 75 వేల నుంచి లక్ష రూపాయలు అదనపు ఆదాయం సమకూరేటట్లు చేయాలి. జిల్లాకో గ్రామంలో దీనిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలి. అవసరమైతే ఆదర్శ రైతుల అనుభవాలు, సైంటిస్టుల సలహాలను కూడా తీసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బాధ్యతలు, తీసుకోవాలి. వారం రోజుల్లో దీనిపై ప్లాన్ రెడీ చేసుకోవాలని సూచించారు.

**నిస్వార్థ వీర మహిళలకు పెద్దపీట :**

ప్రతి జిల్లా అధ్యక్షుడికి ఒక కమిటి ఉన్నట్లు... ప్రతి జిల్లా మహిళా అధ్యక్షురాలుకు కూడా ఒక కమిటీ ఉంటుంది. జిల్లా మహిళ అధ్యక్షులు, మండల అధ్యక్షులు ఎవరనేది అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయిస్తారు. కష్టపడే మనస్త త్వం, పనితీరు, మండలాల్లో పర్యటిస్తారా? లేదా? పార్టీ కోసం ఎంత వరకు సమయం కేటాయించగలరు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లా మహిళ అధ్యకులు, మండల అధ్యకుల నియామకాలు జరుగుతాయి. ముఖ్యంగా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా పనిచేసే వీర మహిళలకు ఈ కమిటిల్లో పెద్దపీట వేస్తాం. మహిళల పనితీరును బట్టి వారిని కేవలం మహిళా కమిటీలకే పరిమితం చేయకుండా మెయిన్ కమిటిల్లో కూడా స్థానం కల్పిస్తాం. కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా ఈ నియమాకాలు ఉంటాయి" అన్నారు.

## నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

కరోనా, కరవు నేపథ్యంలో పన్ను ఒత్తిడిని తగ్గించాలన్నారు. సచివాలయ, వలెంటరీ వ్యవస్థల ద్వారా పదే పదే పన్నులు కట్టమని ప్రజలను వేధించడం దుర్మార్గపు చర్య అన్నారు. పన్నుల విషయంలో పార్టీల పక్షపాతం సబబు కాదని అభివృద్ధి చేయకుండా ప్రజలపై భారాలు మోపడం హేయమన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అభివృద్ధిపై దృష్టి సారించకపోతే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుందని భవిష్యత్తులో జనసేన పార్టీ ఈ నిరంకుశ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు కాస్త వెసులుబాటు కల్పించాలని లేనిపక్షంలో జనసేన పార్టీ తరపున ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతీయ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శులు ఇండ్ల కిరణ్ కుమార్, రాపా ధనుంజయ్, సంజీవ రాయుడు, సంయుక్త కార్యదర్శులు విజయ్ కుమార్, పురుషోత్తం రెడ్డి, జయమ్మ, వీరమహిళ రూప, అర్బన్ నాయకులు రోళ్ల భాస్కర్, మేదర వెంకటేష్, ఎంవీ శ్రీనివాస్, వెంకటనారాయణ, ముప్పూరి కృష్ణ, విశ్వనాథ్ జనసేన, హరీష్, ధరాజ్ భాష, సంపత్, సంతోష్, ఆకుల ప్రసాద్, మల్లి, నారాయణపురం నాయకులు చిరు, నాగార్జున, అశోకు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయినగర్ కాలనీలో తాగునీటి కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

?నీటి కొలను పనులను యంత్రాలతో చేపట్టడం మంచి పద్దతి కాదన్నారు. రాజకీయ అండతోనే ఉపాధి పనులు యంత్రాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని, అందుకు పత్తికొండ నియోజక వర్గం జనసేన కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వాసగిరి మణికంఠ, జనసేన పార్టీ జిల్లా నాయకులు హర్షద్, పవన్ కుమార్, రేణు వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వంపై అవగాహన

**పాలకొండ, (జనస్వరం) :** నందివాడ గ్రామంలో జనసైనికులకు, ప్రజలకు పార్టీ క్రియాశీలక సభ్యత్వం మీద జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికుల సంక్షేమం కోసమే పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అలాగే క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వాళ్లకి అనుకోకుండా ఎటువంటి ప్రమాదం అయినా జరిగితే వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50 వేలు, మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ. 5 లక్షలు బీమా కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేతాజీ అస్థికలు భారత దేశానికి తీసుకురావాలి

(మొదటిపేజీ తరువాయి)

అలాంటిది ఎవరివో అక్కడ ఎందుకు పెడతారు. అవి కచ్చితంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్‌వి అని నేనే గాఢంగా నమ్మాను.

**ఈ పుస్తకం ఒక దైవ ప్రేరణ**

ఇప్పటికి ఎన్నో సంవత్సరాలు గడచిపోయాయి. ఆయన చనిపోయి 77 సంవత్సరాలు అయిపోయాయి. అయినా ఈ రోజుకీ ఎవరూ తీసుకురాలేదు. ఇప్పటికి మూడు. కమిషన్లు వేశారు. అయినా ఉపయోగం లేదు. పీవీ నరసింహారావు లాంటి వాళ్లు ఎవరైనా తీసుకువద్దామనుకున్నా... వాజపేయ లాంటి వాళ్లు ప్రయత్నించినా కుదరలేదు. దానికి కావాల్సింది ప్రజలు కోరుకోవడం. మనలాంటి వాళ్లు బలంగా కోరుకోవాలి. ఆ అస్థికలు రావాలి. ఈ పుస్తకం ఒక దైవ ప్రేరణ. ఆయన పోరాటం, చనిపోయిన విధానాన్ని ఎం.వి.ఆర్. శాస్త్రి స్పష్టంగా ఇందులో ప్రస్తావించారు. అంతకంటే ముందు శాస్త్రి శైలి గురించి చెప్పాలి. శాస్త్రి సెక్యులరిజం మీద పెక్యులరిజం అంటూ ఓ సెటైరికల్ పుస్తకం రాశారు. అందులో ఆయన రాసిన మాటలు... ఒక ఇంటికి బృందావనం అనో శాంతినికేతన్ అనో ఫలకం వేసినంత మాత్రాన అది నిజంగా శాంతినికేతనో బృందావనమో అయిపోదు. అలాగే రాజ్యాంగంలో సెక్యులర్ పదం చేర్చినంత మాత్రాన సెక్యులర్ రాజ్యం అయిపోదు. ఆ పదాలు గుండెలోతుల్లో నుంచి రావాలి. శాస్త్రి శైలి జబ్బులకు వేసే చేదు కషాయం లాంటిది. కషాయం ఇచ్చే డాక్టర్ నచ్చకపోయినా జబ్బు నయం కావడానికి అలాంటి డాక్టర్లే అవసరం. మన సమాజాన్ని, దేశాన్ని పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలకు ఒక మేధావిగా, సీనియర్ జర్నలిస్టుగా, సోషల్ డాక్టర్‌గా శాస్త్రి రాస్తున్న పుస్తకాలు దివ్య ఔషదాల్లాంటివి. ఆయన వాదనలో కొన్ని వాక్యాలు చాలా మందికి రుచించకపోయినా... అందులో సత్యం తాలూకు శక్తి మాత్రం వెంటాడుతుంది.

**జపాన్ సైన్యానికే ఆంక్షలు పెట్టారు**

ఇప్పుడు రాసిన నేతాజీ రెండో భాగం. ఈ పుస్తకం సాక్షిగా నేతాజీ అస్థికలు భారత దేశానికి రావాలని కోరుకుందాం. అలాంటి మహాత్ముడిని గౌరవించుకోకపోతే మనం భారతీయులమే కాదు. నేతాజీ పుస్తకంలో ఆ మహనీయుడు పడిన కష్టాలు కళ్లకు కట్టారు. ఆయన మణులు, మాణిక్యాలు, పేరు కోరుకోలేదు. పదవులు కోరుకోలేదు. ఆయన కోరుకున్నది ఒక్కటి మన దేశం బానిస చెర నుంచి విముక్తి కావాలని, అలాంటి మహనీయుడు దిక్కు లేకుండా చనిపోతే ఆయన అస్థికలు రెంకోజీ టెంపుల్లో పడి ఉంటే ఒక్కరికి కూడా మనసు కలగదు. రాజకీయ నాయకులకు మనసు రాదు. పెద్దలకు మనసు కరగదు. దీనికోసం ఈ సరికొత్త తరం పూనుకోవాలి. ఎందుకు పూనుకోవాలో చెబుతా. దేశానికి పోరాట స్ఫూర్తిని నింపిన నిలువెత్తు నాయకుడు ఆయన. సాయం చేస్తామన్న జపనీస్ సైన్యానికే ఆంక్షలు పెట్టిన ధీశాలి. మీకు స్వతంత్రం మేము ఇప్పిస్తాం... మీరు తూతూ మంత్రంగా ఉండండి చాలన్న జపనీస్ సైన్యాధికారులకు ఆయన ఒక్కటే చెప్పారు. మిమ్మల్ని తూతూ మంత్రంగా చూసుకుంటాం. మా స్వతంత్ర పోరాటం మేమే చేసుకుంటాం మీరు అండగా ఉండండి చాలు. మా దేశంలో ప్రవేశించాక జపాన్ సైన్యాధికారులు మా నియంత్రణలో పని చేయాలి. స్త్రీలపై అఘాయిత్యాలు, లూటీలకు పాల్పడితే అక్కడికక్కడ కాల్చేయమని మా ఇండియన్ ఆజాద్ హింద్ ఫౌజ్ వాళ్లకి ఆదేశాలు ఇచ్చాం... మీరు మాకు అండగా ఉంటే మంచిది... అని నిక్కచ్చిగా ఆయన చెప్పిన మాటలకు ఎవ్వరికి నోటి మాట లేదు.

**బెబ్బులి లాంటి ఆడపడుచుల్ని తయారు చేశారు**

నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లో ఉన్న 50 వేల మందిలో, 30 వేల మంది బ్రిటీష్ ఆర్మీ నుంచి విడిపోయి వస్తే... 20 శాతం మంది ఆయన కలిగించిన ప్రేరణ, రగిల్చిన స్ఫూర్తి నుంచి వచ్చిన వారు. ఆ 20 శాతంలో 70 శాతం దక్షిణ భారతం నుంచి వచ్చినవారే. స్వతంత్ర సమరంలో నాయకులు మినహా ఎక్కువ మంది ప్రాంతాలు, రాష్ట్రాలకే పరిమితం అయ్యారు. ఈ దేశం మొత్తం నాది అనుకునే వ్యక్తులు కనుమరుగయ్యారు. అలాంటి సందర్భంలో తెలుగు, తమిళం భాషాభేదం లేకుండా సమూహాలుగా మారిపోయారు. యాన్సీ రాణి రెజిమెంట్ ఆర్మీ పేరిట బెబ్బులి లాంటి ఆడపడుచుల్ని సైన్యంగా మలచిన వ్యక్తి. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఆయన సైన్యం నుంచి 300 మంది ఆత్మాహుతి బృందంగా వెళ్లేందుకు సిద్ధమయ్యారు. 50 మందిని మాత్రమే అందుకు ఎంపిక చేస్తే... ఆత్మాహుతి దళంలో ఎంపిక కాలేదన్న నిరాశతో ఆరుగురు తుపాకీతో కాల్చుకుని చనిపోయారు. అలాంటి వారిని మన దేశం ఈ రోజుకీ గుర్తించలేకపోయింది. దేశం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేస్తే ఆయన్ని అంతా వ్యతిరేకించారు. అన్ని సార్లు శాంతి దూతల మాట్లాడడం కాదు కొన్నిసార్లు కత్తులు పట్టాలి. జ్ఞానం ఉన్నవాడికి శాంతియుత పద్ధతిలో చెప్పాలి. మూర్ఖుడికి కత్తులతోనే చెప్పాలి. మనం ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్రం అన్నీ కొన్ని లక్షల మంది బలిదానాల మీద వచ్చాయి. మనం అన్నింటినీ మర్చిపోయాం. నేను చేయగలిగింది చేస్తాను. అదే నేతాజీకి నిజమైన నివాళిగా భావిస్తాను అన్నారు.

**నేతాజీ చివరి క్షణాలు అలా...**

నేతాజీ చివరి క్షణాలు, విమాన ప్రమాదానికి సంబంధించిన అంశాలను కళ్లకు కట్టినట్టు చదివి వినిపించారు. ఆయన చివరి మాటలను చదివి వినిపించారు. ఆయన మాటల్లో... నేనయితే బతకను మీరు వెనక్కి వెళ్లి దేశ సోదరులకు చెప్పండి నా చివరి ఊపిరి వరకు దేశ స్వాతంత్ర కోసం పోరాడా... వారు పోరాటం కొనసాగించాలి. హిందుస్థాన్ తప్పక స్వతంత్రం పొంది తీరుతుంది. విమాన ప్రమాదం తర్వాత తల నుంచి పాదాల వరకు మంటలతో పరిగెడుతున్న నేతాజీని చూసిన జపనీస్ అధికారికి వారి అగ్నిదేవుడు గుర్తుకు వచ్చాడు. ఒళ్లంతా కాలినా భయానక వేదన అనుభవిస్తున్నా ఆయన నోటి వెంట ఆ వేదన తాలూకు రోధన వినబడలేదు. తాగేందుకు నీరు మాత్రమే కావాలని అడిగారు. చివరికి 1945 ఆగస్ట్ 18వ తేదీన నేతాజీ కన్నుమూశారు. అలాంటి పోరాట యోధులకు గుర్తింపు ఏది?

**నిన్న కాక మొన్న వచ్చిన వారికి కిరీటాలు, స్మారకాలా?**

నిన్న కాక మొన్న వచ్చిన వ్యక్తులకు కిరీటాలు, స్మారక భవనాలు నిర్మిస్తాం. దేశం కోసం ఇంత యుద్ధం చేసిన వ్యక్తిని గౌరవించుకోకపోతే. అంతకు మించిన అవమానం ఏముంటుంది. మనలో చలనం ఏ స్థాయిలో చచ్చిపోయిందో... ఉదాసీన భావనతో మనం ఏ స్థాయిలో కొట్టుకుపోతున్నామో అర్థం అవుతోంది. నా కోరిక ఒకటే ఏ కష్టం కోసం ఇన్ని లక్షల మంది ప్రాణ త్యాగాలు చేశారో వారి కోసం నిలబడదాం. అందుకు ఎవరి ఆనందాలూ తగ్గించుకోమని చెప్పడం లేదు. కనీస బాధ్యతగా ఒక్క అడుగు వేద్దాం. దేశం కోసం త్యాగాలు చేసిన వారిని గుర్తించలేని వారికి ఈ దేశంలో ఉండే అర్హత లేదు. 24 గంటల్లో కేవలం 15 నిమిషాలు దేశం కోసం ఆలోచించండి. ఈ పుస్తకం చదివిన తర్వాత నాకు అదే అనిపించింది.

**రూ. 100 నోటుపై నేతాజీ బొమ్మ ఉండాలి**

నేతాజీ అస్థికలు దేశంలోకి రావాలి కనీసం 100 రూపాయిల నోటు మీద నేతాజీ బొమ్మ పడాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సభ నుంచి దేశం మొత్తం మాట్లాడుకునేలా చేద్దాం. ఫ్రీడం ఎట్ మిడ్ నైట్ కి రెండేళ్ల ముందు విదేశాల్లో మన మువ్వెన్నెల జెండా ఎగిరింది. జనగణమనకు మొదటి వెర్షన్ జైహింద్ నినాదం ఇచ్చింది సుభాష్ చంద్ర బోస్. అలాంటి మహానుభావుడికి ఏదో ఒకటి చేయాలన్న కోరిక నన్ను ఇక్కడి వరకు తెస్తే మీరంతా ఇంకా ఎంతో చేయొచ్చు. మీ అందరి చేతుల్లో స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి. నిండు మనసుతో మిమ్మల్ని అడిగేది ఒకటే. మన నేతాజీ కోసం నిలబడమని అడుగుతున్నా. ఆయన అస్థికలు రావాలని మనసు పెట్టండి. పూజా మందిరంలో, గుడుల్లో, మసీదుల్లో, హిందూ మందిరాల్లో ఒకటే కోరిక పెడదాం నేతాజీ అస్థికలు భారత్ కు రావాలని కోరుకుందాం. అదే ఈ సభ ఉద్దేశం. శాస్త్రి తన రచనతో ఉదాసీనత నిండిన భారత జాతి మీద బాణం విసిరారు. దాన్ని పట్టుకుని నేతాజీ అస్థికలు తెప్పించేందుకు మా వంతు కృషి చేస్తాం. ఏ దేశమైతే అన్నం పెట్టిందో, ఏ దేశం నీడ నిచ్చిందో దానికి శాల్యూట్ చేస్తూ... జైహింద్" అన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా జనసేన సిద్ధం !

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రాపటానికి పాలాభిషేకం**



**విశాఖపట్నం (జనస్వరం) :** మాడుగుల నియోజకవర్గం, చీడికాడ జనసేనపార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ ఈనెల 14వ తారీఖున జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో అధినేత పవన్ కళ్యాణ్ షణ్ముఖ వ్యూహం అనే 6 హామీలను ప్రవేశపెట్టారు. ఈ హామీలు అన్ని వర్గాల వారిని సంతృప్తిపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ఉన్నాయన్నారు. సామాన్య జనాలకు ఇసుక ఉచితం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరి సొంత ఇంటి కలను నిజం చేసేలా ఉందని తెలిపారు. జనసైనికులు అందరూ ఈరోజు నుంచి మొదలుకొని షణ్ముఖ వ్యూహంలో ఉన్న 6 హామీలను ప్రతి గడపకు చేరే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, హామీలతో పాటుగా అధికార పార్టీ వైఫల్యాలను కూడా ప్రతి ఒక్కరికీ వివరించాలని మాడుగుల నియోజకవర్గ జనసైనికులు అందరూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా జనసేన సిద్ధంగా ఉందని తెలియజేశారు.

సామాన్యుల కోసం, రైతుల కోసం, నిరుద్యోగులు, ఉద్యో గులు కోసం ఆలోచించి ఇలాంటి హామీలను ప్రకటించిన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభి షేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారీస్వరం

# సంక్షోభంలోకి నెడుతున్న సంక్షేమ పథకాలు !!!

భారత రాజ్యాంగం ఆర్టికల్ 47 ప్రకారం "Duty of the state to raise the level of nutrition and the standard of living and to improve public health" అనగా (ఈ రాజ్యం యొక్క కర్తవ్యం ప్రజ లందరికీ పౌష్టికాహార విలువలనూ, ప్రజా ఆరోగ్యాన్ని పెంచడమూ, జీవన ప్రమాణాన్ని పెంపొందించడం).

2014 జరిగిన రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో రకాల మార్పులు జరిగాయి... ఆర్థికంగా లోటు ఏర్పడి, రాజకీయ అనిశ్చితి అనేది నెలకొన్నది.. 2014 ఎన్నికల తర్వాత ఎంతో అనుభవం, విజనరీ కలిగిన నాయకుడని ప్రజలు నమ్మి టీడీపీకి అధికారం అప్పచెపితే గ్రాఫిక్ మాయాజాలంతో అభివృద్ధి చేస్తామని మసిపూసి మారేడుకాయ చేసినట్లు నమ్మి ఓట్లేసిన వారిని నట్టేట ముంచారు... 2019 ఎన్నికల టిడిపి ప్రభుత్వాన్ని పాతాళానికి దించి వైసీపీ ప్రభుత్వానికి అధికారం కట్ట పెడితే నవరత్నాల పేరుతో అభివృద్ధి చేస్తుంది అనుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అప్పుల నడిసముద్రంలో తోసేస్తుంది...

సంక్షేమం అంటే నవరత్నాలు అన్నట్టుగా వైసీపీ ప్రభుత్వంలో పరిస్థితి తయారైంది. ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా అదే తీరు. ముఖ్యమంత్రి ప్రారంభిస్తామన్న వైఎస్ఆర్ కళ్యాణ కానుక పథకానికి బడ్జెట్‌లో మోక్షం లభించలేదు. విదేశీ విద్య పథకం, వైఎస్ఆర్ విద్యోన్నతి పథకానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. గత బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలకు జరిపిన కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేయలేదు. ఆయా శాఖలకు సం బంధించి అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయకుండా నవరత్నాలకు మళ్లించారు. బీసీ సంక్షేమ శాఖ పరిస్థితి కూడా ఇంతే. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు గతంలో కేటాయిం చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయలేదు.

తాము చేస్తే సంసారం.. వేరే వాళ్లు చేస్తే వ్యభిచారం అని ఓ సామెత ఉంటుంది. రాజకీయాల్లో దీన్ని వందకు వంద శాతం ఉపయోగించుకుంటారు రాజకీయ నేతలు. తాము చేసేది మాత్రం సంసారం అని.. ఇతరులు చేస్తే అది వ్యభిచారం అంటారు. తాము ఏదైతే చేశారని విమర్శించామో.. ఇప్పుడు అదే చేస్తూ.. మంచే చేస్తున్నామని వాదించడం కూడా రాజకీయాల్లో ఓ భాగం. ఇలాంటివి రివర్స్ రాజకీయాలు జరుగుతూ ఉన్నా ఏపీలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. మూడేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి కనీస సమాచారం ఇవ్వలేదు., టీడీపీ హయాంలో చేసిన అప్పుల గురించి చెప్పారు. ఆ లెక్క ప్రకారం ఐదేళ్లలో రూ. లక్షా పదివేల కోట్ల అప్పులు చేసింది. కార్పొరేషన్లకు%%% గ్యారంటీలు ఇలా అప్పుల లెక్కలన్నీ చెప్పారు. అవన్నీ పాత విషయాలే కానీ ప్రస్తుత ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలు మాత్రం చెప్పలేదు. కానీ వారు చేసిన అప్పులన్నీ అవినీతికి వెళ్లాయని.. మేం చేసే అప్పు పేదవాళ్లకు వెళ్తోందని జగన్ ప్రకటించుకున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అప్పులు అవినీతి కారణం టీడీపీ వారి జేబుల్లోకి వెళ్లాయని.. తాము మాత్రం అప్పులు చేసి జనం ఖాతాల్లో వేస్తున్నామని స్పష్టం చేస్తున్నారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటలేదని.. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రతీ ఏడాది నిబంధనలను దాటి రుణాలు తీసుకుందని, ఇలా చేసినందునే ఇప్పుడు ప్రభుత్వానికి రూ. 16,419 కోట్ల రుణం కోత పెట్టారు అని చెప్తున్నారు. దీని కోసం కేంద్రంతో యుద్ధం చేయాల్సి వస్తుందని జనాలను నమ్మిస్తున్నారు. అప్పుడు ఇలా ఇప్పుడు మీరెలా అంటూ అధోగతి అవుతున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాష్ట్ర భవిష్యత్తును గాలికి వదిలేసి ఒకరి మీద ఒకరు బురద చల్లుకుంటూ కాలయాపన చేస్తున్నారు...

నవరత్నాల ముసుగులో వైసీపీ ప్రభుత్వం సామాన్యుడికి గుండెల్లో ఉంటుందన్న వైసిపి నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉంది... సంక్షేమం పేరుతో అభివృద్ధి చేయకుండా అప్పులు తీసుకొచ్చి వాటిని జనానికి ఎన్ని రోజులు పంచి పెడతారు. వారికి వారే విమర్శ చేసుకోవాలి ఇతర రంగాల అభివృద్ధి గురించి సమస్యల గురించి ప్రశ్నిస్తే కరోనా కష్టాలన్నీ ఏకరువు పెట్టడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటైపోయి ఉంది. సంక్షేమ క్యాలెండర్ అంటూ జగన్ రెడ్డి, ఒక్క అభివృద్ధి పనికి సంబంధించి క్యాలెండర్ విడుదల చేశారా ?? అదుపులేని అప్పులతో, పాలకుల అసంబద్ధ నిర్ణయాలతో 2.51 కోట్ల జనాభా ఉన్న శ్రీలంక అతలాకుతలం అవుతుంటే 5.2 కోట్ల జనాభా ఉన్న ఏపీ పరిస్థితి ఎలా మారవచ్చో ఊహించడం కష్టం. ఇకనైనా పాలకులు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభం వైపు నెట్టేయకుండా జాగ్రత్త పడితే మంచిది. అనవసర ఖర్చులు పెట్టడం బదులు ఆదాయ మార్గాలని పెంచుకునే ఆలోచన చేసి వుంటే ప్రజలు అవస్థలు తగ్గేవి. సంక్షేమం పేరుతో ఆ పథకాలకి డబ్బు కోసం అదే ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన పాలకుల అసలు రూపం ప్రజలు తెలుసుకోవాలి.

– టీం నారీస్వరం

# నేతాజీ అస్తికలు భారత దేశానికి తీసుకురావాలి

(మొదటిపేజీ తరువాయి)

అలాంటిది ఎవరివో అక్కడ ఎందుకు పెడతారు. అవి కచ్చి తంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్‌వి అని నేనే గాఢంగా నమ్మాను.

**ఈ పుస్తకం ఒక దైవ ప్రేరణ**

ఇప్పటికి ఎన్నో సంవత్సరాలు గడచిపోయాయి. ఆయన చనిపోయి 77 సంవత్సరాలు అయిపో యాయి. అయినా ఈ రోజుకీ ఎవరూ తీసుకు రాలేదు. ఇప్పటికి మూడు. కమిషన్లు వేశారు. అయినా ఉపయోగం లేదు. పీవీ నరసింహారావు లాంటి వాళ్లు ఎవరైనా తీసుకువద్దామనుకున్నా... వాజపేయి లాంటి వాళ్లు ప్రయత్నించినా కుదర లేదు. దానికి కావాల్సింది ప్రజలు కోరుకోవడం. మనలాంటి వాళ్లు బలంగా కోరుకోవాలి. ఆ అస్తిక లు రావాలి. ఈ పుస్తకం ఒక దైవ ప్రేరణ. ఆయన పోరాటం, చనిపోయిన విధానాన్ని ఎం.వి.ఆర్. శాస్త్రి స్పష్టంగా ఇందులో ప్రస్తావించారు. అంత కంటే ముందు శాస్త్రి శైలి గురించి చెప్పాలి. శాస్త్రి సెక్యులరిజం మీద సెక్యులరిజం అంటూ ఓ సెటైరి కల్ పుస్తకం రాశారు. అందులో ఆయన రాసిన మాటలు... ఒక ఇంటికి బృందావనం అనో శాంతినికేతన్ అనో ఫలకం వేసినంత మాత్రాన అది నిజంగా శాంతినికేతనో బృందావనమో అయి పోదు. అలాగే రాజ్యాంగంలో సెక్యులర్ పదం చేర్చినంత మాత్రాన సెక్యులర్ రాజ్యం అయిపోదు. ఆ పదాలు గుండెలోతుల్లో నుంచి రావాలి. శాస్త్రి శైలి జబ్బులకు వేసే చేదు కషాయం లాంటిది. కషాయం ఇచ్చే డాక్టర్ నచ్చకపోయినా జబ్బు నయం కావడానికి అలాంటి డాక్టర్లే అవసరం. మన సమాజాన్ని, దేశాన్ని పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలకు ఒక మేధావిగా, సీనియర్ జర్నలిస్టుగా, సోషల్ డాక్టర్‌గా శాస్త్రి రాస్తున్న పుస్తకాలు దివ్య ఔషదాల్లాంటివి. ఆయన వాదనలో కొన్ని వాక్యాలు చాలా మందికి రుచించకపోయినా... అందులో సత్యం తాలూకు శక్తి మాత్రం వెంటాడుతుంది.

**జపాన్ సైన్యానికే అంక్షలు పెట్టారు**

ఇప్పుడు రాసిన నేతాజీ రెండో భాగం. ఈ పుస్తకం సాక్షిగా నేతాజీ అస్తికలు భారత దేశానికి రావాలని కోరుకుందాం. అలాంటి మహాత్ముడిని గౌరవించు కోకపోతే మనం భారతీయులమే కాదు. నేతాజీ పుస్తకంలో ఆ మహనీయుడు పడిన కష్టాలు కళ్లకు కట్టారు. ఆయన మణులు, మాణిక్యాలు, పేరు కోరుకోలేదు. పదవులు కోరుకోలేదు. ఆయన కోరుకున్నది ఒక్కటి మన దేశం బానిస చెర నుంచి విముక్తి కావాలని, అలాంటి మహనీయుడు దిక్కు లేకుండా చనిపోతే ఆయన అస్తికలు రెంకోజీ టెంపుల్లో పడి ఉంటే ఒక్కరికి కూడా మనసు కలగదు. రాజకీయ నాయకులకు మనసు రాదు. పెద్దలకు మనసు కరగదు. దీనికోసం ఈ సరికొత్త తరం పూనుకోవాలి. ఎందుకు పూనుకోవాలో చెబు తా. దేశానికి పోరాట స్ఫూర్తిని నింపిన నిలువెత్తు నాయకుడు ఆయన. సాయం చేస్తామన్న జపనీస్ సైన్యానికే అంక్షలు పెట్టిన ధీశాలి. మీకు స్వతంత్రం మేము ఇప్పిస్తాం... మీరు తూతూ మంత్రంగా ఉం డండి చాలన్న జపనీస్ సైన్యాధికారులకు ఆయన ఒక్కటే చెప్పారు. మిమ్మల్ని తూతూ మంత్రంగా చూసుకుంటాం. మా స్వతంత్ర పోరాటం మేమే చేసుకుంటాం మీరు అండగా ఉండండి చాలు. మా దేశంలో ప్రవేశించాక జపాన్ సైన్యాధికారులు మా నియంత్రణలో పని చేయాలి. స్త్రీలపై అఘాయి త్యాలు, లూటీలకు పాల్పడితే అక్కడిక్కడ కాల్చేయ మని మా ఇండియన్ ఆజాద్ హింద్ ఫౌజ్ వాళ్లకి ఆదేశాలు ఇచ్చాం... మీరు మాకు అండగా ఉంటే మంచిది... అని నిక్కచ్చిగా ఆయన చెప్పిన మాటలకు ఎవ్వరికి నోటి మాట లేదు.

**బెబ్బులి లాంటి ఆడపడుచుల్ని తయారు చేశారు**

నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లో ఉన్న 50 వేల మందిలో, 30 వేల మంది బ్రిటీష్ ఆర్మీ నుంచి విడిపోయి వస్తే... 20 శాతం మంది ఆయ న కలిగించిన ప్రేరణ, రగిల్చిన స్ఫూర్తి నుంచి వచ్చి న వారు. ఆ 20 శాతంలో 70 శాతం దక్షిణ భార తం నుంచి వచ్చినవారే. స్వతంత్ర సమరంలో నాయకులు మినహా ఎక్కువ మంది ప్రాంతాలు, రాష్ట్రాలకే పరిమితం అయ్యారు. ఈ దేశం మొత్తం నాది అనుకునే వ్యక్తులు కనుమరుగయ్యారు. అలా ంటి సందర్భంలో తెలుగు, తమిళం భాషాభేధం లేకుండా సమూహాలుగా మారిపోయారు. యాన్సీ రాణి రెజిమెంట్ ఆర్మీ పేరిట బెబ్బులి లాంటి ఆడప డుచుల్ని సైన్యంగా మలచిన వ్యక్తి. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఆయన సైన్యం నుంచి 300 మంది ఆత్మాహుతి బృందంగా వెళ్లేందుకు సిద్ధమ య్యారు. 50 మందిని మాత్రమే అందుకు ఎంపిక చేస్తే... ఆత్మాహుతి దళంలో ఎంపిక కాలేదన్న నిరాశతో ఆరుగురు తుపాకీతో కాల్చుకుని చనిపో యారు. అలాంటి వారిని మన దేశం ఈ రోజుకీ గుర్తించలేకపోయింది. దేశం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేస్తే ఆయన్ని అంతా వ్యతిరేకిం చారు. అన్ని సార్లు శాంతి దూతల మాట్లాడడం కాదు కొన్నిసార్లు కత్తులు పట్టాలి. జ్ఞానం ఉన్నవాడి కి శాంతియుత పద్ధతిలో చెప్పాలి. మూర్ఖుడికి కత్తు లతోనే చెప్పాలి. మనం ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్రం అన్నీ కొన్ని లక్షల మంది బలి దానాల మీద వచ్చాయి. మనం అన్నింటినీ మర్చి పోయాం. నేను చేయగలిగింది చేస్తాను. అదే నేతా జీకి నిజమైన నివాళిగా భావిస్తాను అన్నారు.

**నేతాజీ చివరి క్షణాలు అలా...**

నేతాజీ చివరి క్షణాలు, విమాన ప్రమాదానికి సం బంధించిన అంశాలను కళ్లకు కట్టినట్టు చదివి విని పించారు. ఆయన చివరి మాటలను చదివి వినిపిం చారు. ఆయన మాటల్లో... నేనయితే బతకను మీరు వెనక్కి వెళ్లి దేశ సోదరులకు చెప్పండి నా చివరి ఊపిరి వరకు దేశ స్వాతంత్ర కోసం పోరా డా... వారు పోరాటం కొనసాగిందాలి. హిందు స్థాన్ తప్పక స్వతంత్రం పొంది తీరుతుంది. విమా న ప్రమాదం తర్వాత తల నుంచి పాదాల వరకు మంటలతో పరిగెడుతున్న నేతాజీని చూసిన జప నీస్ అధికారికి వారి అగ్నిదేవుడు గుర్తుకు వచ్చాడు. ఒళ్లంతా కాలినా భయానక వేదన అనుభవిస్తున్నా ఆయన నోటి వెంట ఆ వేదన తాలూకు రోధన వినబడలేదు. తాగేందుకు నీరు మాత్రమే కావాలని అడిగారు. చివరికి 1945 ఆగస్ట్ 18వ తేదీన నేతా జీ కన్నుమూశారు. అలాంటి పోరాట యోధులకు గుర్తింపు ఏది?

**నిన్న కాక మొన్న వచ్చిన వారికి కిరీటాలు, స్మారకాలా?**

నిన్న కాక మొన్న వచ్చిన వ్యక్తులకు కిరీటాలు, స్మారక భవనాలు నిర్మిస్తాం. దేశం కోసం ఇంత యుద్ధం చేసిన వ్యక్తిని గౌరవించుకోకపోతే. అంత కు మించిన అవమానం ఏముంటుంది. మనలో చలనం ఏ స్థాయిలో చచ్చిపోయిందో... ఉదాసీన భావనతో మనం ఏ స్థాయిలో కొట్టుకుపోతున్నామో అర్థం అవుతోంది. నా కోరిక ఒకటి ఏ కష్టం కోసం ఇన్ని లక్షల మంది ప్రాణ త్యాగాలు చేశారో వారి కోసం నిలబడదాం. అందుకు ఎవరి ఆనందాలూ తగ్గించుకోమని చెప్పడం లేదు. కనీస బాధ్యతగా ఒక్క అడుగు వేద్దాం. దేశం కోసం త్యాగాలు చేసిన వారిని గుర్తించలేని వారికి ఈ దేశంలో ఉండే అర్హత లేదు. 24 గంటల్లో కేవలం 15 నిమిషాలు దేశం కోసం ఆలోచించండి. ఈ పుస్తకం చదివిన తర్వాత నాకు అదే అనిపించింది.

**రూ.100 నోటుపై నేతాజీ బొమ్మ ఉండాలి**

నేతాజీ అస్తికలు దేశంలోకి రావాలి కనీసం 100 రూపాయిల నోటు మీద నేతాజీ బొమ్మ పడాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సభ నుంచి దేశం మొత్తం మాట్లాడుకునేలా చేద్దాం. ఫ్రీడం ఎట్ మిడ్ నైట్ కి రెండేళ్ల ముందు విదేశాల్లో మన మువ్వన్నెల జెండా ఎగిరింది. జనగణమణకు మొదటి వెర్షన్ జైహింద్ నినాదం ఇచ్చింది సుభాష్ చంద్ర బోస్. అలాంటి మహానుభావుడికి ఏదో ఒకటి చేయాలన్న కోరిక నన్ను ఇక్కడి వరకు తెస్తే మీరంతా ఇంకా ఎంతో చేయొచ్చు. మీ అందరి చేతుల్లో స్మార్ట్ ఫోన్లు ఉన్నా యి. నిండు మనసుతో మిమ్మల్ని అడిగేది ఒకటే. మన నేతాజీ కోసం నిలబడమని అడుగుతున్నా. ఆయన అస్తికలు రావాలని మనసు పెట్టండి. పూజా మందిరంలో, గుడుల్లో, మసీదుల్లో, హిందూ మందిరాల్లో ఒకటే కోరిక పెడదాం నేతాజీ అస్తి కలు భారత్ కు రావాలని కోరుకుందాం. అదే ఈ సభ ఉద్దేశం. శాస్త్రి తన రచనతో ఉదాసీనత నిం డిన భారత జాతి మీద బాణం విసిరారు. దాన్ని పట్టుకుని నేతాజీ అస్తికలు తెప్పించేందుకు మా వంతు కృషి చేస్తాం. ఏ దేశమైతే అన్నం పెట్టిందో, ఏ దేశం నీడ నిచ్చిందో దానికి శాల్యూట్ చేస్తూ... జైహింద్" అన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా జనసేన సిద్ధం !

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రాపటానికి పాలాభిషేకం**



**విశాఖపట్నం (జనస్వరం)** : మాడు గుల నియోజకవర్గం, చీడికాడ జన సేనపార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ ఈనెల 14వ తారీఖున జనసేన పార్టీ ఆవి ర్భావ దినోత్సవ సభలో అధినేత పవన్ కళ్యాణ్ షణ్ముఖ వ్యూహం అనే 6 హామీలను ప్రవేశపెట్టారు. ఈ హామీలు అన్ని వర్గాల వారిని సం తృప్తిపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ఉన్నాయ న్నారు. సామాన్య జనాలకు ఇసుక ఉచితం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరి సొంత ఇంటి కలను నిజం చేసేలా ఉందని తెలిపారు. జనసైనికులు అం దరూ ఈరోజు నుంచి మొదలుకొని షణ్ముఖ వ్యూహంలో ఉన్న 6 హామీ లను ప్రతి గడపకు చేరే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, హామీలతో పాటుగా అధికార పార్టీ వైఫల్యాలను కూడా ప్రతి ఒక్కరికీ వివరించాలని మాడుగుల నియోజకవర్గ జనసైని కులు అందరూ నిర్ణయం తీసుకు న్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా జనసేన సిద్ధంగా ఉందని తెలియజేశారు.

సామాన్యుల కోసం, రైతుల కోసం, నిరుద్యోగులు, ఉద్యో గులు కోసం ఆలోచించి ఇలాంటి హామీలను ప్రకటించిన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభి షేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజక వర్గం నాలుగు మండలాల జనసైని కులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారీస్వరం

# సంక్షోభంలోకి నెడుతున్న సంక్షేమ పథకాలు !!!

భారత రాజ్యాంగం ఆర్టికల్ 47 ప్రకారం "Duty of the state to raise the level of nutrition and the standard of living and to improve public health" అనగా (ఈ రాజ్యం యొక్క కర్తవ్యం ప్రజ లంద రికీ పౌష్టికాహార విలువలనూ, ప్రజా ఆరోగ్యాన్ని పెంచడమూ, జీవన పురోగ తిని పెంపొందించడం).

2014 జరిగిన రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో రకాల మార్పులు జరిగాయి... ఆర్థికంగా లోటు ఏర్పడి, రాజకీయ అని శ్చితి అనేది నెలకొన్నది.. 2014 ఎన్నికల తర్వాత ఎంతో అనుభవం, విజనరీ కలిగిన నాయకుడని ప్రజలు నమ్మి టీడీపీకి అధికారం అప్పచెపితే గ్రాఫిక్ మాయాజాలంతో అభివృద్ధి చేస్తామని మసిపూసి మారేడుకాయ చేసినట్లు నమ్మి ఓట్లేసిన వారిని నట్టేట ముంచారు... 2019 ఎన్నికల టిడిపి ప్రభుత్వాన్ని పాతాళానికి దించి వైసీపీ ప్రభుత్వానికి అధికారం కట్ట పెడితే నవరత్నాల పేరుతో అభివృద్ధి చేస్తుంది అనుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అప్పుల నడిసముద్రంలో తోసేస్తుంది...

సంక్షేమం అంటే నవరత్నాలు అన్నట్టుగా వైసీపీ ప్రభుత్వంలో పరిస్థితి తయారైంది. ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా అదే తీరు. ముఖ్యమంత్రి ప్రారంభి స్తామన్న వైఎస్‌ఆర్ కల్యాణ కానుక పథకానికి బడ్జెట్‌లో మోక్షం లభించలేదు. విదేశీ విద్య పథకం, వైఎస్‌ఆర్ విద్యోన్నతి పథకానికి ఒక్క పైసా కూడా కేటా యించలేదు. గత బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలకు జరిపిన కేటాయిం పులను పూర్తిగా ఖర్చు చేయలేదు. ఆయా శాఖలకు సం బంధించి అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయకుండా నవరత్నాలకు మళ్లించారు. బీసీ సంక్షేమ శాఖ పరిస్థితి కూడా ఇంతే. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు గతంలో కేటాయిం చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయలేదు.

తాము చేస్తే సంసారం.. వేరే వాళ్లు చేస్తే వ్యభిచారం అని ఓ సామెత ఉంటుంది. రాజకీయాల్లో దీన్ని వందకు వంద శాతం ఉపయో గించుకుంటారు రాజకీయ నేతలు. తాము చేసేది మాత్రం సంసారం అని.. ఇతరులు చేస్తే అది వ్యభిచారం అంటారు. తాము ఏద్దైతే చేశారని విమర్శిం చామో.. ఇప్పుడు అదే చేస్తూ.. మంచే చేస్తున్నామని వాదించడం కూడా రాజకీయాల్లో ఓ భాగం. ఇలాంటివి రివర్స్ రాజకీయాలు జరుగుతూ ఉన్నా ఏపీలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. మూడేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి కనీస సమాచారం ఇవ్వలేదు., టీడీపీ హయాంలో చేసి న అప్పుల గురించి చెప్పారు. ఆ లెక్క ప్రకారం ఐదేళ్లలో రూ. లక్షా పదివేల కోట్ల అప్పులు చేసింది. కార్పొరేషన్లకు%%% గ్యారంటీలు ఇలా అప్పుల లెక్కల న్నీ చెప్పారు. అవన్నీ పాత విషయాలే కానీ ప్రస్తుత ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలు మాత్రం చెప్పలేదు. కానీ వారు చేసిన అప్పులన్నీ అవినీతికి వెళ్లాయని.. మేం చేసే అప్పు పేదవాళ్లకు వెళ్తోందని జగన్ ప్రకటించుకు న్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అప్పులు అవినీతి కారణం టీడీపీ వారి జేబుల్లోకి వెళ్లాయని.. తాము మాత్రం అప్పులు చేసి జనం ఖాతాల్లో వేస్తు న్నామని స్పష్టం చేస్తున్నారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటలేదని.. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రతీ ఏడాది నిబంధనలను దాటి రుణాలు తీసుకుందని, ఇలా చేసినందునే ఇప్పుడు ప్రభుత్వానికి రూ. 16,419 కోట్ల రుణం కోత పెట్టారు అని చెప్తున్నారు. దీని కోసం కేంద్రంతో యుద్ధం చేయాల్సి వస్తుందని జనాలను నమ్మిస్తున్నారు. అప్పుడు ఇలా ఇప్పుడు మీరెలా అంటూ అధోగతి అవుతున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాష్ట్ర భవిష్యత్తును గాలికి వదిలేసి ఒకరి మీద ఒకరు బురద చల్లుకుంటూ కాలయాపన చేస్తున్నారు...

నవరత్నాల ముసుగులో వైసీపీ ప్రభుత్వం సామాన్యుడికి గుండెల్లో ఉంటుందన్న వైసిపి నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉంది... సంక్షేమం పేరుతో అభివృద్ధి చేయకుండా అప్పులు తీసుకొచ్చి వాటిని జనానికి ఎన్ని రోజులు పంచి పెడతారు. వారికి వారే విమర్శ చేసుకోవాలి ఇతర రం గాల అభివృద్ధి గురించి సమస్యల గురించి ప్రశ్నిస్తే కరోనా కష్టాలన్నీ ఏకరువు పెట్టడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటైపోయి ఉంది. సంక్షేమ క్యాలెండర్ అంటూ జగన్ రెడ్డి, ఒక్క అభివృద్ధి పనికి సంబంధించి క్యాలెండర్ విడుదల చేశారా ?? అదుపులేని అప్పులతో, పాలకుల అసంబద్ధ నిర్ణయాలతో 2.51 కోట్ల జనాభా ఉన్న శ్రీలంక అతలాకుతలం అవుతుంటే 5.2 కోట్ల జనాభా ఉన్న ఏపీ పరిస్థితి ఎలా మారవచ్చో ఊహించడం కష్టం. ఇకనైనా పాలకులు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభం వైపు నెట్టేయకుండా జాగ్రత్త పడితే మంచిది. అనవసర ఖర్చులు పెట్టడం బదులు ఆదాయ మార్గాలని పెంచుకునే ఆలోచన చేసి వుంటే ప్రజలు అవస్థలు తగ్గేవి. సంక్షేమం పేరుతో ఆ పథకాలకి డబ్బు కోసం అదే ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన పాలకుల అసలు రూపం ప్రజలు తెలుసుకోవాలి.

– టీం నారీస్వరం

## జనసేనపార్టీలోకి భారీగా చేరికలు



**చేజర్ల, (జనస్వరం) :** మండలంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఉపన్యాసానికి, సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆత్మకూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ చేతుల మీదగా చేజర్ల మండల ఇంచార్జ్ బండి అనిల్ రాయల్ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాబోయేది జనసేన ప్రభుత్వమేనని కాబోయే సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అని కంఠపథంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల ఉపాధ్యక్షులు ప్రసాద్, బలరాం, అరవింద్, అన్ని మండలాల ఇంఛార్జ్లు, నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ జపం, అభివృద్ధి శూన్యం

### జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య



**చిత్తూరు (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం నిధులను పంపిణీ చేస్తూ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక లేకుండా అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య విమర్శించారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల పేర్లను మార్చి, కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ రాష్ట్ర ప్రజల్ని మభ్యపెడుతున్నదన్నారు. మరో వైపు వివిధ రకాల పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నదని విమర్శించారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుతామని హెచ్చరించారు. ఈనెల 14వ తారీఖున జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో అధినేత పవన్ కళ్యాణ్ షణ్ముఖ వ్యూహం అనే 6 హామీలను ప్రవేశపెట్టారు. ఈ హామీలు అన్ని వర్గాల వారిని సంతృప్తిపరుస్తూ రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడిపించే విధంగా ఉన్నాయన్నారు. సామాన్య జనాలకు ఇసుక ఉచితం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరి సొంత ఇంటి కలను నిజం చేసేలా ఉందని తెలిపారు.

## చిన్నారులకు అండగా జనసేన పార్టీ



**ఆత్మకూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండల పరిధిలోని చుంచులూరు ఎస్సి కాలనిలోని బోటిక శ్రీనివాసులు, మాళిని అనే దంపతులకు శ్రీహన్(4 సం), హర్షవర్ధన్ (3సం)అనే ఇద్దరు కుమారుడులు, నాగలోహిత(2సం) అనే కుమార్తె జన్మించినారు. వీళ్ళకి జనటిక్ ప్రాబ్లెమ్ వలన పూర్తిగా నడవలేని పరిస్థితి ఏర్పడింది. హాస్పిటల్ లో వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉప ఇంచార్జి డబ్బుకొట్టు నాగరాజు యాదవ్ 10,000 వేల రూపాయలు చిన్నారుల తల్లితండ్రులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు, మర్రిపాడు మండలం ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, గుమ్మలపాటి మదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారంపూడి... జనసేన జోలికి రావొద్దు

### పిఠాపురం ఇంచార్జి మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం, (జనస్వరం) :** ఎండలు పెరుతున్నట్టుగానే రాజకీయ పార్టీలో విమర్శల పర్వం వాడి వేడిగా సాగుతోంది. ఇటీవల కాకినాడ సిటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖరెడ్డి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జిల్లాలో ఎక్కడ పోటీ చేసిన అక్కడ ఇంఛార్జ్గా ఉండి ఓడిస్తాననే వ్యాఖలకు జిల్లా జనసైన్యం బగ్గుమంది. ఈ వ్యాఖ్యలపై పిఠాపురం నియోజవర్గ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, జనసైనికులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కౌంటర్కి ప్రతికౌంటర్ అన్నట్టు మీడియా సమావేశంలో నిప్పులు చెలరేగారు. ద్వారంపూడిని ఉద్దేశించి ముందు మీ రాజకీయ చరిత్ర తెలుసుకొని అధినేత పవన కళ్యాణ్పై వ్యాఖ్యలు చేయాలని గంజాయి గుట్కాలు ఎంత హానికరమో తెలిచి కూడా వాటిని సప్లేయ్ చేసే స్మగ్లర్లకు అండగా నిలిచిన నువ్వు మా అధినేతను ఓడిస్తారా? పేదలకు ఇళ్ల స్థలం పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన మీరు మా నాయకుడిని విమర్శించే స్థాయా అని, జంగారెడ్డిగూడెంలో మీ పార్టీ వారే కాయించి అమ్మిన నాటుసారాకు బలిపసువుల్ని చేసిన మీరు మా నాయకుడు చిత్త శుద్ధి సిద్ధంతాలతో ప్రజల ముంది కొచ్చిన మా నాయకుడి మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, జిల్లాలోనే కాదు ఇప్పుడే కాకినాడలోనే తేల్చుకుందా, తక్షణమే రాజీనామ చేయండి మా పార్టీ నాయకులు ముత్తా శశిధర్ మీద నేగ్గి చూపించండని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మా నాయకుడుపై అనుచిత వ్యాఖ్యలు మానుకొకపోతే పవన్ కళ్యాణ్ అగ్రజ్వాలలు చవి చూస్తారని మండిపడ్డారు. గతంలో మీడియా సోదరులు మీద లారీలు ఎక్కించండి అన్న మాటలు చాలా తప్పుగా మాట్లాడారు. అలాగే కార్పొరేటర్ లను బెదిరించి పక్కన కూర్చో పెట్టుకున్నంత మాత్రాన గొప్ప మనిషికారు. త్వరలోనే కార్పొరేట్ లో అందరూ జారుపోతున్నారని మీకు తొందరలోనే తెలుస్తుంది. ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. ఒక సుగాలి ప్రీతి ఏ కాదు, ఈనెల 14వ తారీఖున ఒక ఆడపడుచు అన్యాయం జరిగిందని కంప్లైంట్ ఇస్తే కనీసం కంప్లైంట్ తీసుకోకుండా ఆ ఆడపడుచు మనస్థాపం చెంది చనిపోయింది. అటువంటి ఆడపడుచు న్యాయం జరిగేలా చూడండి. అంతేగాని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. అలాగే ఎమ్మెల్యేలు, మంత్రులు గుర్తుపెట్టుకోండి. ముందు ప్రజలతో ఎలా మాట్లాడాలి వారి కష్టాలు ఎలా తీర్చాలని తెలుసుకోండి. అలాగే భాష కూడా నేర్చుకోండి. రాష్ట్ర ప్రజల అందరూ మీకు తగిన బుద్ధి చెప్తారు. మీరు కంగారు పడకండి వచ్చే ఎన్నికల్లో మీకు సరైన గుణపాఠం చెప్తారని మరొకసారి తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ యేలేశ్వరపు భాను, తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, సంయుక్త కార్యదర్శి చీకట్ల శ్యామ్ కుమార్, యు కొత్తపల్లి మండల అధ్యక్షులు పట్టా శివ, పుణ్యమంతుల బాబురావు, బుర్రా సూర్య ప్రకాష్, మేళం బాబి, గోపు సురేష్, దొడ్డి దుర్గాప్రసాద్, పులి శివారెడ్డి, కంద సోమరాజు, యాండ్రపు శ్రీనివాస్, రసంశెట్టి కన్యక రావు, కేతినిడి గౌరీ నాగలక్ష్మి, జ్యోతుల సందీప్, కసిరెడ్డి నాగేశ్వరరావు, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

### జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం, (జనస్వరం) :** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ చిలకం మధుసూదన్రెడ్డి విమర్శించారు. తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిలకం మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని రేగాటిపల్లి పంచాయతీ గ్రామ రెవెన్యూ భూమిలో వైసీపీకి చెందిన కొందరు ప్రభుత్వ భూమిలోని మట్టి కొండను తవ్వి కోట్ల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు చేసినందుకు తన భార్య చిలకం చాయాదేవి మీద అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. కేసు విచారణకు పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారన్నారు. ధర్మవరం పట్టణంలో వైసిపి నాయకులు మహిళలుపై అక్రమంగా కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. గతంలో ఈ కేసును అక్రమ కేసుగా పరిగణించిన గత ఎస్పీ ఈ కేసును పక్కన పెట్టారని అయితే స్థానిక ఎమ్మెల్యే ఈ కేసును తిరగదోడించి అక్రమంగా పోలీసులచే నోటీసులు పంపించారని ఆరోపించారు. అక్రమ కేసులతో తమను భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పట్టణంలో సాయిబాబా గుడి వద్ద ఓ స్థలాన్ని కబ్జా చేశారని దానిని ఒక వ్యాపారి కొనుగోలు చేశాడని, వ్యాపారులు ఇలాంటి కబ్జాదారులను ప్రోత్సహించవద్దని కోరారు. పట్టణ నాయకుల ఆక్రమాలు ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు బెస్త శ్రీనివాసులు, పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి

## మహా పాదయాత్రకు జనసేన పార్టీ సంఘీభావం



**వరంగల్, (జనస్వరం) :** ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఆకుల సుమన్ ఆదేశాల మేరకు ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి (ఏసీపీఎస్) తలపెట్టిన మహాపాదయాత్రకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ ఏర్పడ్డాక ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసారు. ఈ ప్రభుత్వం ఆర్య వైశ్యులను కేవలం ఎన్నికలలో ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆర్య వైశ్యులు స్వచ్ఛందంగా తమ వ్యాపారాలు కొన్ని నెలల పాటు మూసివేసి ఉద్యమంలో పాల్గొన్నారు. అలాంటి ఆర్య వైశ్యులను సీఎం మోసం చేయడం సిగ్గు చేటు, ఈ పాదయాత్ర కేవలం ఒక ట్రైలర్ మాత్రమే. కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాళ్ళు పొందుపర్చిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి. లేనిచో రాబోయే రోజుల్లో ఏసీపీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. భవిష్యత్ లో ఆర్య వైశ్య పోరాట సమితికి ఆకుల సుమన్ ఆధ్వర్యంలో వరంగల్ జనసేన పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేసారు.

## క్రియాశీలక సభ్యత్వంపై అవగాహన

**సీతంపేట, (జనస్వరం) :** సీతంపేట మండలంలో పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు జక్ర వలస, నారాయణగూడ, మండ ఏజెన్సీ గ్రామంలో జన సైనికులకు, ప్రజలకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికుల సంక్షేమం కోసమే పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అలాగే జనసేన ప్రభుత్వం స్థాపించిన రోజున ఏజెన్సీ ట్రైబల్స్ని అయిన అభివృద్ధి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి పలువురు చేరిక

ఆమదాలవలస, (జనస్వరం) : ఆమదాలవలస నియోజకవర్గ పొందూరు మండలం అన్నంపేటలో నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు జనసేన జెండా విష్కరణలో పాల్గొనడం జరిగింది. అనంతరం దాదాపు 38 కుటుంబాలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అధికార పార్టీ రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవేయబడిందని, రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఈ అవినీతి పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి కల్పింస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొందూరు జడ్పీటీసీ ఆసిరినాయుడు, ఎచెర్ల నియోజకవర్గ నాయకులు అర్జున భూపతి, చిన్నం నాయుడు, %%.రమణ, అప్పల నాయుడు, గణేష్, బాబురావు, శివ, సంతోష్, మనోజ్, సురేష్, సింహాద్రి, రమేష్, లక్ష్మినారాయణ, రమణ, రమణ, లక్ష్మణ్, సూరి, అప్పలనాయుడు, రాంలక్ష్మణ్, రఘు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి వైసీపీ నాయకులు

**రామచంద్రపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కాజులూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న ఆధ్వర్యంలో కోలంక గ్రామ పంచాయతీ వైసీపీ వైస్ ప్రెసిడెంట్ రాయి సూర్య ప్రకాష్, రాయి సత్యనారాయణ, లంక భాను ప్రసాద్, తాతపూడి నాని, శీలం ప్రశాంత్ కుమార్, శీలం దుర్గా ప్రసాద్ శీలంనాగేశ్వరరావు(భాషా), లంక సత్యనారాయణ, మద్దా సత్యనారాయణ, ఆలమంద శ్రీనివాస్, దాకమూరి నరసింహమూర్తి, జంపన కృష్ణంరాజు, తొగరు వీరబాబు, బీర పిల్లా రాయుడు, వినకోటి శ్రీనివాస్ తదితర ఎస్సీ, బీసీ నాయకులు జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుంగరాజు, కోలంక గ్రామం జనసేన నాయకులు బోండా వెంకటేశ్వర రావు, గుబ్బల నాగరాజు, గుబ్బల సూరిబాబు, రాంబాబు నాయుడు, కొలగాని సతీష్, మద్దా ప్రసాద్, కోలంక గ్రామం జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# తాడిపర్తి గ్రామంలో మట్టి తవ్వకాలు అడ్డగింత

## రైతులకు అండగా జనసేన పార్టీ



**పిఠాపురం, (జనస్వరం) :** నియోజవర్గం గొల్లప్రోలు మండలంలో తాటిపర్తి గ్రామంలో కోదండరామ పెద్ద చెరువులో అక్రమంగా తవ్వకాలను రైతులు అడ్డుకున్నారు. ఈనెల 11న యంత్రాలు లారీల ద్వారా తరలింపు ప్రారంభించారు. తాడిపర్తికి సంబంధించిన పలువురు రైతులు జనసేన పార్టీని అండగా ఉండాలని కోరగా రైతులు, నాయకులు, జనసైనికులు అడ్డుకున్నారు. దాంతో అధికార పార్టీ నాయకులు కొంతమంది అనుచరులతో బెదిరింపు ఫోన్లు, అలాగే స్టేషన్ కి రమ్మని కూర్చోపెట్టి రకరకాల ప్రయత్నాలు బెదిరింపులు చేశారు. ఈ విషయం మండల అధ్యక్షులు అమరాది పల్లి రామకృష్ణ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి దృష్టికి తీసుకెళ్లారు. అక్రమంగా తవ్వకాలు నివారించడం వల్ల భూగర్భం కోల్పోతోందని, అలాగే అక్కడ ఉన్న పంట పొలాలకు నీరు వెళ్లే పరిస్థితి లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారని తెలియజేశారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, నియోజకవర్గ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి, ఉభయ గోదావరి జిల్లాల వీర మహిళా విభాగం కన్వీనర్ చల్లా లక్ష్మి, నాయకులు జనసైనికులుతో కలిసి మట్టి తవ్వకాలు జరుగుతున్న చెరువును పరిశీలించి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. అలాగే జిల్లా అధ్యక్షులు దుర్గేశ్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇసుక మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా చేస్తున్నారని, ఈ గోయ్యలు తాడి చెట్టు లోతు ఉంటుందని, అంతలోతు ఉండడం వలన ఇప్పటికే సుమారుగా 8 మంది ఈ చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి మరణించినట్లుగా గ్రామస్తులు ద్వారా తెలుసుకున్నామని, ప్రమాదాలేకాక చెరువు నీరుని బోరు సహాయంతో తౌడుకొనేలా పరిస్థితి ఉందని, మరికొంత కాలానికి డ్రిప్ ల మిషన్ ద్వారా తీసుకోనే పరిస్థితి రాకుండా ఇప్పటికైన ప్రజల గోడు విని త్రవ్వకాలు ఆపాలని, లేదంటే జనసేన వాడిని చూస్తాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొలల్లప్రోలు మండల అధ్యక్షులు అమరాది వల్లి రామకృష్ణ, యు కొత్తపల్లి మండల అధ్యక్షులు పట్టా శివ, జిల్లా కార్యదర్శులు మొగిలి అప్పారావు, చీకట్ల శ్యామ్ కుమార్, వెన్న జగదీష్, అరవ వెంకటాద్రినాయుడు,యేలేశ్వరపు భాను, సమినీడి అప్పారావు, దాసం కొండబాబు, అడబాల వీర్రాజు, తావతి చక్కర రావు, మొగలి శ్రీనివాస్, గారపాటి శివ కొండరావు, సామన్న దొర, రంపం సత్తిబాబు, మణికంఠ, కుర్ర నాగు, గంగాధర్, గణేష్ నాయుడు, స్వామీజీ, ఆకుల వెంకన్న, గాడిదల బుజ్జి,రామచంద్రరావు, పుణ్య మంతుల బాబురావు, దొడ్డి దుర్గాప్రసాద్, బుర్రా సూర్య ప్రకాష్, రాసం శెట్టి కన్యాకర్రావు, వినుకొండ అమ్మాజీ, కేతినిడి గౌరీ నాగలక్ష్మి, జన సైనికులు, వీర మహిళలు, నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో డొక్కా సీతమ్మ ఆహార శిబిరం



**ఉరవకొండ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పిన మాట ప్రకారం డొక్కా సీతమ్మ (ఉచిత భోజన) శిబిరంను ఉరవకొండ పట్టణం స్థానిక మార్కెట్ యార్డ్‌లో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఉరవకొండ మండల కార్యదర్శి విశ్వనాథ్ ఆధ్వర్యంలో శిబిరంను ప్రారంభించారు. ఇదే విధంగా ప్రతి సోమవారం 'డొక్కా సీతమ్మ శిబిరం' (ఉచిత భోజనం) నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, మల్లేష్ గౌడ్, తిలక్,(మాల)సోము, నీలకంఠ, విజయ్, హరి, జొల్లమణికంఠ, రంగా, మోపిడి హరి(శ్రీజ పాలు), సురిష్, మణి కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క జనసైనికులకు, నాయకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## కర్నూలు జనసేనపార్టీ కార్యాలయంపై దాడి



**కర్నూలు, (జనస్వరం) :** కర్నూలు నగరం గణేష్ నగర్ లోని మేయర్ కార్యాలయం ఎదురుగా ఉన్న జనసేన పార్టీ మహిళా విభాగ కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కర్నూలు జిల్లా నాయకులు పాణ్యం నియోజకవర్గ ఇంచార్జ్ చింతా సురేష్ బాబు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ రాయలసీమ వీరమహిళ కమిటీ మెంబర్ హసీనా బేగం కార్యాలయంపై అధికార ప్రోద్బలంతో గుర్తు తెలియని 15 మంది వ్యక్తులు దాడి చేసి కార్యాలయంలోని సామాగ్రిని ధ్వంసం చేసి బయట పడేసి తాళాలు వేశారు. బిల్డింగ్ ఓనర్ ను సంప్రదించగా ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ దుస్సాహసానికి పాల్పడిన వ్యక్తులను కనిపెట్టి తగిన చర్యలు తీసుకోవాలని చింతా సురేష్ బాబు డిమాండ్ చేశారు. రాయలసీమ వీర మహిళ కమిటీ సభ్యురాలు హసినా బేగం జనసేన పార్టీ నాయకులు మహబూబ్ బాషా, నక్కలగుట్ట శ్రీనివాసులు, విశ్వనాథ్, మంజునాథ్, సుధాకర్, బజారి, శ్రీనివాసులు కార్యకర్తలు కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడికి సంబందించిన సిసి కెమెరా వీడియో కాపిని పోలీసులకు అందజేసి మాకు తగిన న్యాయం చేయాలని మూడో పట్టణ సీఐ, పోలీస్ అధికారులను కోరారు.

## ద్వారంపూడి నోరు అదుపులో పెట్టుకో

**అనంతపురం, (జనస్వరం) :** ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మీ స్థాయి మీరు తెలుసుకోకుండా ఉత్తర ప్రగల్భాలు పలకండి. నీకు ఒకరిని ఓడించే శక్తి కానీ, ఒకరిని గెలిపించే సామర్థ్యం కానీ లేదు? నీ స్థాయికి మించిన మాటలు మాట్లాడొద్దు? నీకు దమ్ము ధైర్యం ఉంటే మీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించు. అధికార మదమెక్కి మహిషాసురునిలాగా మాట్లాడితే నీకు కొమ్ములు విరుస్తామని అనంతపురం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి ధ్వజమెత్తారు. జరగబోయే ఎన్నికల్లో నీవు ఎక్కడ నుంచి పోటీ చేసినా మా వీర మహిళలు చాలు నీకు.. కారం వేసి దంచి కొడతారు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మసులుకో. వడ్డీ వ్యాపారం చేసుకుని తాకట్టు కోసం పత్రాలు పెట్టుకొని అక్రమంగా సంపాదించిన నీ జీవితం ఒక జీవితమా? నిజాయితీపరుడైన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి, సింగనమల మండల నాయకులు సాయి శంకర్, మధు శేఖర్, శేషు, ధనుంజనేయులు, మాధవ, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన రామ్ చరణ్ జన్మదిన వేడుకలు



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** మెగా పవర్ స్టార్ రాంచరణ్ 36వ జన్మదిన వేడుకలలో భాగంగా ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక వేదాస్ స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధాశ్రమంలో 30 మంది వరకు అల్పాహార పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు రాహుల్ సాగర్, కార్యదర్శి భరత్ సాగర్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవికి తగిన తనయుడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌ని ఆయన నటించిన ఆర్ఆర్ఆర్ సినిమా ఘన విజయం సాధించి చరిత్రలో నిలిచిపోవాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రమేష్, గురు, శివ పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు జనసేన అండ



**సంగం, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా సంగం మండలం దువ్వూరు గ్రామంలో తూర్పు హరిజన వాడకు చెందిన యోబు సెంట్రింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు ఇనుపరాడ్ మీద కరెంట్ తీగలు పడి చేతులకు దెబ్బతగిలాయి. అతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇల్లు జరగడం కష్టమవుతుంది. వలంటీర్లు అతనికి పింఛను రాయకుండా ఆలస్యం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సంగం మండలం జనసేన సీనియర్ నాయకులు కూనపల్లి హరి అధికారులతో వాదన పడి అతనికి పింఛను వచ్చేలా కృషి చేశారు. ఇప్పుడు అతనికి పింఛను వస్తుంది. అలాగే ఆ కుటుంబానికి నెల రోజులకు సరిపడే నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూనపల్లి శ్రీహరి, దాడి బాను కిరణ్, ఆకులేటి సాయి చంద్, పెళ్లి మల్లి, రామిశెట్టి యస్వంత్, డి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ కదన రంగం నుండి మడమ తిప్పని మహాయోధులు

### పిఠాపురం జనసేన నాయకులు సత్యప్రసాద్

**పిఠాపురం, (జనస్వరం) :** భగతసింగ్, రాజగురు, సుఖదేవ్ ముగ్గురూ ముగ్గురే. విప్లవ యోధాగ్రేసరులే! ఉరి కంబాన్ని ఓ క్రీడాస్థలిగా ఎన్నుకొని, విప్లవ ఒయ్యారపు సోయగపు కసరత్తులను ప్రదర్శించిన సాటి లేని మేటి క్రీడాకారులే! లాహోర్ కేంద్ర కారాగారంలో విప్లవ పులకాంకితులై సయ్యాటలు ఆడినవాళ్లే! ఉరి కంభం నుండి వేలాడుతోన్న ఉరిత్రాడును తమ చేతితో మెడచుట్టూ బిగించుకుంటూ "ఇంక్విలాబ్ జిందాబాద్" అని గొంతెత్తి ప్రతిధ్వనించిన వాళ్లే. గొంతులో ఆఖరి శ్వాస విడిచేంత వరకూ "సామ్రాజ్యవాదం నశించాలి" అని కసికొద్దీ నినదించిన వాళ్లే! ప్రపంచ పెట్టుబడిదారీ దుష్ట వ్యవస్థపై ఎగరేసిన సిద్ధాంత, రాజకీయ బావుటాకు ప్రతీకగా "ప్రపంచ శ్రామికులారా ఏకంకండు" అని గొంతెత్తి గర్జిస్తూ భౌతికంగా ఆఖరి శ్వాస విడిచే వరకూ నినదించిన మహోన్నత త్యాగ ధనులు ఆ వీర, ధీర, విప్లవ యోధులు! భారత స్వాతంత్ర విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ఆ ముగ్గురు విప్లవానికి నిలువుటద్దంగా నిలిచారు. బ్రిటిష్ దుర్మార్గపు పాలనలో చిక్కుకున్న భారత దేశానికి విముక్తి కలిగించేలా.. దేశ ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని నింపి..భారత స్వాతంత్ర్యోద్యమాన్ని మరో మెట్టు ఎక్కించారు.వాళ్ళు చావుకు వెరవలేదు. మృత్యువును ముద్దాడారు. మరణాన్ని జయించారు. ఈ భూమి మీద ధనిక స్వామ్య వ్యవస్థ జీవించినంత కాలం వాళ్ళు దానిపై యుద్ధదగ్ధ ప్రతీకలై వర్ధిల్లుతారు. అది దగ్ధమయ్యాక, వాళ్ళు అమర ప్రతీకలై విరాజిల్లుతారు. శ్రమ దోపిడీ వ్యవస్థ మనుగడలో ఉన్నంత కాలం వాళ్ళు అమర సందేశాలై వర్ధిల్లుతారు. దోపిడీ, పీడన, అణచివేత, కష్టాలు, కన్నీళ్లు లేని సమసమాజం ఏర్పడ్డ తర్వాత వాళ్ళు అమర సంకేతాలై వెలుగొందుతారు. ఇప్పుడు భగతసింగ్, రాజగురు, సుఖదేవ్‌లకు మనం రాజకీయ పునర్జన్మ కలిగిద్దాం. అట్టి సమయం సమీపించింది. ఇప్పటి వరకు ఒక ఎత్తు. నేడు మరో ఎత్తు! గత చరిత్ర వర్తమాన చరిత్రకు ఉద్యమ ఉద్దీపన కలిగిస్తే, భవిష్యత్తు చరిత్ర నిర్మాణానికి వర్తమాన చరిత్ర వెలుగులు వెదజల్లే దారిదీపాల్ని అందిస్తుంది. అట్టి దారి దీపాల్ని గత చరిత్ర మట్టి పొరల్ని త్రవ్వి వెలికితీసి, వెలుగులోకి తెచ్చి రాజకీయ పదును పెట్టుకుందాం. దోపిడీదారుల నుంచి సమాజాన్ని, రాష్ట్రాన్నీ రక్షించుకున్నప్పుడే ఆ అమరుల త్యాగాలకు సార్థకత. ఆ దేశభక్తుల సాహసాలను స్మరించుకుంటూ వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు పునరంకితం అయ్యి వారి స్మృతికి నివాళులర్పిద్దాం.

# రైతులకు మద్దతు ధర కల్పించాలి

### ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ



**ఆత్మకూరు, (జనస్వరం) :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలు తర్వాత అత్యధికంగా వరి పండించే జిల్లా నెల్లూరు జిల్లా అని పేర్కొన్నారు. నారు పోసిన దగ్గర నుండి కుప్ప నూర్చే వరకు రైతన్నల కష్టాలు వర్ణనాతీతం. ఆకాశాన్నంటిన ఎరువుల ధరలు, తడిసి మోపెడైన వ్యవసాయ ఖర్చులు, ఇవి చాల వన్నట్టు రైతన్న వెన్ను విరుస్తూ అకాల వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంతా కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కన్నా తక్కువగా కొనుగోలు చేస్తున్న దళారులు, మిల్లర్ల దోపిడీ ఒక పక్క రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈ పరిస్థితుల్లో అన్నదాతలు ప్రభుత్వాన్ని కోరుతున్నది ఒకటే, అయ్యా మేము పండించిన ధాన్యాన్ని మొత్తం మీరు ప్రకటించిన ధరకే, ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలన్న, అన్నదాతల ఆక్రందనను ఆలకించ వలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రస్తుత సీఎం జగన్ తన పాదయాత్ర సందర్భంగా రైతన్నలకు ఇచ్చిన హామీ ప్రకారం ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతన్న పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రేగులపాడు గ్రామంలో టెక్కలి ఇంఛార్జ్ కణితి కిరణ్ పర్యటన



**టెక్కలి, (జనస్వరం) :** జనసేనపార్టీ బలోపేతంలో భాగంగా జనసేన టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్ కోట బొమ్మాలి మండలం రేగులపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకొని జనసేన సిద్ధాంతాలను తెలియజేస్తూ, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరిస్తూ గ్రామం అంతా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ గ్రామ ప్రధాన సమస్యలైన తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను కిరణ్ దృష్టికి తీసుకువెళ్లారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ఉన్నతాధికారులకు వివరించి సమష్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో కోటబొమ్మాలి మండల నాయకులు పల్లి కోటి, ఇలపండరమేష్, సుధీర్, శ్రీను ఎంపీటీసీ సభ్యులు, గ్రామ జనసైనికులు రాము తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి పాతపట్నం నియోజకవర్గ సమస్యలు



**పాతపట్నం, (జనస్వరం) :** నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో జన సేన పార్టీ 5 వార్డులు కైవసం చేసుకున్న మదనాపురం పంచాయతీలో అధికార పార్టీ నాయకులు ప్రజలకు అనేక ఇబ్బందులు సృష్టిస్తున్నారని జనసేనపార్టీ నాయకులు గేదెల చైతన్య ఆరోపించారు. అధికార పార్టీ ఆగడాలు రోజు రోజు కు మితిమీరితున్నాయన్నారు. అలాగే పాతపట్నం నియోజకవర్గంకు సంబం ధించి మెలియాపుట్టి గిరిజనుల సమస్య, పాతపట్నం మండలం తాగు నీరు సమస్య, మరిన్ని సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికు తీసుకెళ్ళి పాతపట్నం జనసేన పార్టీ ఇంచార్జీ గేదెల చైతన్య వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో రోడ్డున పడ్డ దివ్యాంగులు

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు




**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికులు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్ రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులు, వయోవృద్ధులు, హిజ్రాలు, వీరికి సంబందించిన సంక్షేమ శాఖలను జిల్లాల విభజన పేరుతో శిశు సంక్షేమ శాఖలో విలీనం చేయటానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. ఈ ప్రయత్నాన్ని విరమించుకొని దివ్యాంగుల సంక్షేమ శాఖలను పాత విధానాన్ని అమలు చేయాలని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. కంది వెంకటరెడ్డి, ఇమ్మడిశెట్టి మురళి కృష్ణ, గంటా నాగమల్లేశ్వరరావు, షేక్ సుభాని, వీర్రాజు, కుంట సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌కి నివాళులు



**ఆత్మకూరు, (జనస్వరం) :** జ్వలించే నిప్పు కణిక, భగ భగ మండే అగ్ని గోళం, భారత స్వతంత్ర సమర యోధుడు, విప్లవ యువ కెరటం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ జనసైనికులతో కలిసి ఆత్మకూరు జనసేన పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లకు విప్లవ జోహార్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ముదినేపల్లిలో క్రియాశీలక సభ్యత్వంపై అవగాహన



**ముదినేపల్లి, (జనస్వరం) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళ వారం వనుదుర్రు గ్రామంలో జన సేన పార్టీ ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకయ్య క్రియాశీలక సభ్యత్వంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఇంత వరకు కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించలేదని, కేవలం జనసేన పార్టీకి మాత్రమే చెల్లిందని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కార్యకర్త వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వాళ్లకి అనుకోకుండా ఎటువంటి ప్రమాదం అయినా జరిగితే వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేలు, మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ. 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, జనసేన నాయ కులు, వెంట్రపాటి వెంకన్న, అంబుల భరత్, మాట్లపుది మధన, సుడాబత్తుల సాయిాష్, వాలిశెట్టి బాబీ, బోయిన వాసు, పొన్నాముది ఫణికుమార్, బోయిన దుర్గా రావు, జంగం కొండలరావు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి జనసేన అండ



**పెనమలూరు, (జనస్వరం) :** కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఆ గ్రామంలో ఉన్నటువంటి జనసైనికుడు గంధం అనిల్ నియోజకవర్గ జనసేన నాయకులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పెనమలూరు నియోజకవర్గ నాయకులు పులి కామే శ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు, గ్యాస్, సిలిండర్ అందించారు. ఆలాగే జనసేన పార్టీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని భోరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోన జనార్దన్ కంకిపాడు మండల అధ్యక్షులు ముప్పా రాజా, బోయిన నాగరాజు, ముప్పిరి ఆర్.కె.నాయుడు, సుంకర శివ, వీర మహిళలు కొఠారి లావణ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

### నందిగామ జనసేనపార్టీ ఆధ్వర్యంలో

## భగత్ సింగ్ నివాళులు



**నందిగామ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా నందిగామ నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు నందిగామ గాంధీ సెంటర్‌లో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బద్రి మాట్లాడుతూ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్‌గురుల ప్రాణ త్యాగాలను గుర్తుచేసుకుంటారు. మీరు కూడా ఆ సమరయోధుల ప్రాణత్యాగాన్ని సోషల్ మీడియా వేదికపై స్మరించండి. భగత్ సింగ్ చెప్పిన ఈ స్ఫూర్తిదాయక సూక్తులను మీ వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర సోషల్ మీడియా వేదికల్లో పోస్టు చేసి మీ దేశభక్తిని చాటండి. దేశం కోసం చనిపోయేవారు ఎల్లకాలం బతికే ఉంటారు. మనుషులను చంపగలరేమో కానీ వారి ఆదర్శాలను చంపలేరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కుమ్మరి రాజేష్, తోట వేణు, పండగల నరేంద్ర, మెల్లంపూడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వంపై అవగాహన



**సీతంపేట, (జనస్వరం) :** సీతంపేట మండలంలో పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు "రసూలుపేట" ఏజెన్సీ గ్రామంలో సైనికులకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికులు సంక్షేమం కోసమే పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అలాగే జనసేన ప్రభుత్వం స్థాపించిన రోజున ఏజెన్సీ ట్రైబల్స్ని అయిన అభివృద్ధి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉంది

**పాలకుర్తి, (జనస్వరం) :** పాతికేళ్ల ప్రయాంలో ఉరికంబంని ముద్దాడినటువంటి వీరుడు భగత్ సింగ్ అని జనసేన పార్టీ నాయకులు మేడిద ప్రశాంత్ అన్నారు. బుధవారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జనసేన శ్రేణులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మేడిద ప్రశాంత్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో అతి తక్కువ వయసులో అశువులు బాసినటువంటి భగత్ సింగ్‌తో పాటు విప్లవ యోధులు సుఖ్ దేవ్, రాజ్ వారి సేవలో చిరస్మరణీయమన్నారు. వారిని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజారి సాయి, సైదులు, అశోక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# హౌసింగ్ సిబ్బంది అక్రమాలను అరికట్టాలి

### శింగనమల నియోజకవర్గ నాయకులు సాకే మురళీకృష్ణ

**శింగనమల, (జనస్వరం) :** శింగనమల నియోజక వర్గం బుక్కరాయసముద్రం మండలం ఏపీ హౌసింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ 7సంవత్సరాలుగా అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా జగనన్న కాలనీలలో ఇష్టానుసారంగా మార్కింగ్ ఇష్టమొచ్చిన వారికి బిల్లులు మంజూరు చేస్తూ నిస్సహాయులైన ఒంటరి మహిళలు, వృద్ధులు, నిరుపేదలకు హౌసింగ్ సిబ్బందిని బ్రతిమాలుకుంటున్న అహంకారం ధోరణితో రాచరికం పద్ధతితో ప్రజలను పురుగులుగా హీనంగా చూస్తూ 600 మంది లబ్దిదారులను రద్దు చేస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా నియోజకవర్గ పరిధిలో 6 మండలాల్లో కలిపి 3వేల మందికి పైగా నిరుపేద



లబ్దిదారులకు జగనన్న ఇల్లు రద్దు చేశారని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సాకే మురళీకృష్ణ ఆవేదన వ్యక్తపరిచారు. ఇల్లు లేని పేదవారికి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. ఇల్లు కట్టుకొనివారికి ఇల్లు రద్దు చేయమని ప్రభుత్వం జీఓ వచ్చిందని నెపంతో అధికారులు చేతివాటం, లంచాలు ప్రదర్శిస్తున్నారు. మరి ముఖ్యంగా బీకేఎస్ మండలంలో ఏళ్లుగా పాతకపోయిన ఒక మహిళ వర్క్ ఇన్స్పెక్టర్ గత ప్రభుత్వం హయాంలో లంచాలు మరిగి ఏకపక్షంగా బీకేఎస్ కాలనిలలో ప్రవర్తిస్తుంది. ఆమెపై హౌసింగ్ ఏఈపై ప్రజలను పీడించి అవమానాలకు భయాందోళనకు గురి చేస్తున్నారు. కాబట్టి ఈ విషయాలు అన్ని తెలిసిన ఎంపీడీఓ మండల అధికారిణి కూడా బాధ్యత మరిచి నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుంది. కనుక వీరందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ప్రజలకు, లబ్దిదారులకు న్యాయం చేయాలని జిల్లా అధికారులకు జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. న్యాయం చేయలేని పక్షంలో 3వేల మంది లబ్దిదారులతో కలెక్టరేట్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## జనసేన కార్యకర్తలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. హరి ప్రసాద్




**తిరుపతి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లాలో జనసేన పార్టీ కార్యకర్తలపై దాడి చేసిన వైసీపీ నాయకులను కఠినంగా శిక్షించాలని చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా హరి ప్రసాద్, తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఇలాంటి దాడులకు పాల్పడుతున్న వారికి ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని, ఒక్కరిని చేసి మూకుమ్మడిగా దాడి చేయటం మగతనం కాదని, దాడులు చేయటం మాకు కూడా తెలుసు కానీ మా సిద్ధాంతం అది కాదని జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, రాష్ట్ర నాయకుడు పగడాల మురళి, సంయుక్త కార్యదర్శి కీర్తన, బత్తిన మధు, హేమ, కోకిల తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న జనసేన నాయకులు



**ములకలచేరువు, (జనస్వరం) :** మన సనాతన హిందూ ధర్మాలను జానపద గేయ భజనల రూపంలో తరువాతి తరం వాళ్లకు అందిస్తూ ఎన్నో భజన బృందాలను ఏర్పాటు చేసి, తిరుమల కొండ మీద భజనలు చేయిస్తున్నది మన జానపద కళాకారుల సంఘం. అన్నమాచార్యుల వారి వారసులు ఈ సంఘంలోని కళాకారులని సన్మానించే కార్యక్రమం మండల వారిగా చేపడుతున్నారు. పెద్దపాళ్యం ఆంజనేయస్వామి ఆలయంలో సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ములకలచేరువు మండల భజన బృందాల సమావేశం ఏర్పాటు చేశారు. హిందూ ధర్మానికి మన వంతు సహాయం చేయదానికి, పెద్దపాళ్యం కామాక్షి అంజి ఆలోచనతో, ములకలచేరువు మండల జనసేన అధ్యక్షులు సాయినాథ్ ఆధ్వర్యంలో భజన బృందాలకు మజ్జిగ ప్యాకెట్ల వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ప్రధాన కార్యదర్శులు కిరణ్ రాయపు, సుదర్శన్, సురేష్, శ్రీధర్, నరేష్, అమర, రామాంజులు, సుబ్బరామ్, ప్రభాకర్ నాగరాజు, జనసేన కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సేవాగుణం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలి

### ఎమ్మిగనూరు జనసేన నాయకులు రాహుల్ సాగర్



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** రామ్ చరణ్, ఎన్టీఆర్ నటించిన ఆర్ఆర్ఆర్ సినిమా, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా ఎమ్మిగనూర్ తాలూకా మెగాఫ్యాన్స్ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక మానసిక వికలాంగుల కేంద్రం నందు పాలు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ సినిమా ఆర్ఆర్ ఆర్ అని కొనియాడారు. రాజమౌళి దర్శకత్వంలో మా అభిమాన నటుడు రామ్ చరణ్ హీరోగా మరెన్నో సినిమా రావాలని సినిమాలన్నీ ఘన విజయం సాధించాలని ఆశాభావం వ్యక్త పరి చారు. ఈ కార్యక్రమంలో రమేష్, రామంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ మూర్తికి అత్యంత భద్రత, గౌరవం ఇచ్చే ఏకైక పార్టీ జనసేన

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత



**మదనపల్లి, (జనస్వరం) :** మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలంటే వారికి కూడా రాజకీయ ప్రవేశం కల్పించాలని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ మహిళలకు అండగా వుండాలనే ఆలోచించి ఝాన్సీ లక్ష్మీ భాయ్ పేరున వీర మహిళలకు అండగా మహిళా విభాగం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ పార్టీకి లేనంత మంది జనసేనలో మహిళలు ఎక్కువగా ఉంటు సమాజానికీ తమ వంతు సాయం చేస్తున్నారన్నారు. చాలా మంది పార్టీలో చేరుతున్న క్రమంలో జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత ఆధ్వర్యంలో మదనపల్లి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సతీమణి ప్రజారాజ్యం పార్టీలో పనిచేసిన కన్యాకుమారి జనసేన పార్టీలోకి చేరుతూ జనసేన క్రియాశీల సభ్యతం నమోదు చేసుకున్నారు. వారికి దారం అనిత జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపు లేటి హరిప్రసాద్ తరపున సాదరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మదనపల్లి సీనియర్ నాయకులు తులసి శ్రీనివాస్, దారం హరి పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వంపై అవగాహన



**పాలకొండ, (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు "యరకరాయపురం" గ్రామల్లో ఇటుక పని చేసుకుంటున్న కుమ్మరి వృత్తి వాళ్లకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ నిరంతరం తపిస్తూ పార్టీలో సభ్యుల క్షేమం కోసం పెద్ద మనసుతో ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అలాగే గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, జనసేన పార్టీ వైపు మొగ్గు చూపుతున్నా ప్రజలకు క్రియాశీలక సభ్యులు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేవలో జనసైనికులు



**పాలకొండ, (జనస్వరం) :** పట్టణంలో ఇటీవలే ప్రియాంక అనే వివాహిత కుటుంబ సమస్యలు వలన ఆత్మహత్య చేసుకొంది. ఆమె మృతితో ఆమె ముగ్గురు పిల్లలు అనాధలు అయ్యారు. ఆ ముగ్గురు పసి పిల్లలకి అండగా అలుబిల్లి రాజేష్ కుమార్, ఎంపీటీసీ అంపిలి విక్రమ్ ఆధ్వర్యంలో పిల్లల కుటుంబానికి కొంత నగదు, ఇంటికి కావాల్సిన వస్తువులు అందజేశారు. అలాగే భవిష్యత్తులో పిల్లలకు విద్య, వైద్య, వసతి జనసేవ ట్రస్ట్ ద్వారా అంది స్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నాయుడు, గడే కిషోర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో జనంలోకి జనసేన



**కొత్తపల్లి, (జనస్వరం) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ముదినేపల్లి మండల గ్రామాలలో ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజలలోకి జనసేనాని సిద్ధాంతాలను బలంగా తీసుకునే విధంగా కొత్తపల్లి గ్రామంలో పర్యటించారు. మాట్లపూడి మధన్, సుదాబత్తుల సాయిష్, బోయిన వాసు, దుర్గా రావు, పొన్నుమూడి ఫణి కుమార్, పాశం శ్రీనివాసరావు, కొత్తపల్లి జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం

**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** నియోజకవర్గంలోని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వంపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా క్రియాశీలక సభ్యత్వం నమో దు చేయించుకున్న ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే హాస్పిటల్లో రూ.50 వేల రూపాయలు, మరణించినట్లయితే రూ.5 లక్షలు బీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి ఇన్సూరెన్స్ పాలసీ గురించి గ్రామ స్థాయిలోకి ప్రజ లకి తెలియ జేసే బాధ్యత మనందరం తీసుకొని క్రియాశీలక సభ్యత్వాన్ని విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, జయ కృష్ణ, ఆంజనేయులు, ఈరన్న, రాజు, రామ లింగ, కాంత రాజ్, మహేష్, వీర మహిళ షేక్ తార, జాకీర్, నరేష్, లక్ష్మణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మక్కాకు వెళ్తున్న యాత్రికులకు చిరు సత్కారం

**విజయవాడ, (జనస్వరం) :** ఉమ్రా చేయుటకు మక్కా కు బయలు దేరుతున్న యాత్రికులను తార పేట మస్జీద్ వద్ద కలుసుకొని చిరు సత్కారం చేసిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మరియు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఫతావుల్ల. హజ్ యాత్రకు బయల్దేరిన 53 మంది ముస్లిం సోదర సోదరీమణులకు శాలువా కప్పి, పూల దండలు వేసి, స్వీట్ ప్యాకెట్లు అందజేసి సత్కరించారు. యాత్ర బాగా జరగాలని భగవంతుడు అల్లాహ్ ఆశీస్సులు సంపూర్ణంగా ఉండబట్టే మక్కాకు వెళుతున్నారని రాష్ట్రం కోసం దేశం కోసం ప్రార్థించాలని, అదే విధంగా పవన్ కళ్యాణ్ గారి కోసం మా కోసం కూడా ప్రార్థించాలని మహేష్, మక్కా కు బయలుదేరిన యాత్రికులను ఉద్దేశించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో మహేష్ మాట్లాడుతూ సొంత డబ్బులతో హజ్ యాత్రకు బయల్దేరిన ముస్లిం సోదర సోదరిమణులకు ఏమాత్రం సహాయం చేయకపోగా ప్రచార ఆర్భాటం కోసం మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఇది రాజకీయంగా ప్రచారం చేస్తున్నారని ఆయనకు హజ్ యాత్రకు బయలుదేరే యాత్రికుల బస్సు ముందర నుంచుని జెండా ఊపి అర్హత లేదని ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో హజ్ హౌస్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో ఒక్క



ఇటుక కూడా వేయలేక పోయారని, ముసాఫిర్ ఖానా నిర్మాణాన్ని గాలికి వదిలేశారని, ఉర్దూ పాఠ శాల నిర్మాణాన్ని పూర్తి చేయలేక పోయారని, ముస్లిం మైనార్టీల కోసం ఏ పని చేయకుండా ప్రచారం కోసం ఇటువంటి పనులు చేస్తే ముస్లిం సోదర సోదరీమణులు మంత్రి శ్రీను గారికి తప్పక తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఫతావుళ్ళ మాట్లాడుతూ హజ్ హౌస్ నిర్మాణం కోసం మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కనీసం ఆలోచన చేయలేదని, వక్ఫ్బోర్డు స్థలాలు కబ్జా గురవుతున్న నియంత్రించలేక పోయారని, ఉర్దూ పాఠశాల నిర్మాణాన్ని తదుపరి ఉమ్రకు బయలుదేరే బస్సు వెళ్లే సమయంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షైక్ .షర్మిల, షైక్. మోబినా, నూర్, సయ్యద్ అబ్దుల్ నజీబ్, సలీం, రాజా నాయుడు, రెడ్డిపల్లి.గంగ, సింగినంశెట్టి. రాము, మైలవరపు.కొండలరావు, పొట్నూరి.శ్రీను, గన్ను.శంకర్, తమ్మిన.లీలా కర్ణాకర్, తమ్మిన. లీలా కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# మైతాన్ ఫ్యాక్టరీ కార్మికులపై లాఠీఛార్జ్

తీవ్రంగా ఖండించిన జనసేనపార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు

బొబ్బిలి, (జనస్వరం) : మైతాన్ ఫ్యాక్టరీ కార్మికులపై జరిగిన లాఠీ ఛార్జి, అక్రమ అరెస్టులను జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన కార్మికుల గ్రామాలు అయిన ఎమ్.బుర్జవలస, పణుకువలస, గున్నతోటవలసలో పర్యటించి వారి కుటుంబాలను పరామర్శించారు. కార్మికులను నిర్దాక్షిణీయంగా మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చుకుంటూ లాక్కెళ్లి అరెస్టు చెయ్యడం దారుణమన్నారు. పసిపిల్లల తల్లులు అని కూడా చూడకుండా కనీసం పిల్లలను కూడా కలవనివ్వకుండా అరెస్టు చేసి ఎక్కడో విశాఖపట్నం సెంట్రల్ జైల్లో పెట్టడం శోచనీయమన్నారు. ఇప్పటికి 14 రోజులు అవుతున్నా బెయిల్ రాకుండా చేస్తున్నారని వారి బాధలను చెప్పారు. బాబు పాలూరు మాట్లాడుతూ కార్మికులు కడుపు మండి వారికి రావాల్సిన బకాయిలు, వారి ఉద్యోగాలను అడిగితే ఇలా చేస్తారా అని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి, జడ్పీటీసీ చైర్మన్ వీరంతా ఏమి చేస్తున్నారని, మహిళలు అని చూడకుండా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడు ఈ పసిపిల్లలు తమ తల్లి లేకుండా ఎలా ఉంటారని మీరు చేసుకుంటారా అని పేర్కొన్నారు. ఈరోజు హియరింగ్ ఉంది కానీ కరోనా అని చెప్పి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా చూపించి మళ్ళీ వాయిదా పడేలా చేస్తారా.. అని వీళ్ళు పేదలు కాబట్టి ఇలా చేస్తున్నారా! మీకు మీ ముడుపులు అందించే వారికి మీ ప్రభుత్వం పని చేస్తుందా! అని పేర్కొన్నారు. అలాగే తక్షణమే వారికి బెయిల్ వచ్చేలా చేయాలని లేకపోతే తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని జనసేన పార్టీ ద్వారా హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐటీ విభాగం సభ్యులు సతీష్, బొబ్బిలి నాయకులు గంగాధర్, రాజా, శ్రీను,గణేష్, వెంకటరమణ, సత్యనారాయణ, రవి, గ్రామస్తులు, జనసైనికులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆలయంలో పచారీ సరుకుల కాంట్రాక్టర్‌పై అంత ప్రేమ ఎందుకు?

### కెసిపి షుగర్ అందుబాటులో ఉంది కానీ అమ్మవారి ఆలయ కాంట్రాక్టర్కు మాత్రమే దొరకడం లేదు, ఎందుకో?




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గంలో రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి ఏడాదికి 20 కోట్ల రూపాయల పచారి సరుకులు సప్లై చేసే కాంట్రాక్టర్ కు విజయవాడలో షాపు లేకపోయినా పర్వాలేదు కానీ, అమ్మవారి ఆలయానికి మూడు లక్షల రూపాయలు శానిటరీ మెటీరియల్ సప్లై చేసే కాంట్రాక్టర్ కు మాత్రం విజయవాడ లో షాపు ఉండాలి నిబంధనలు పాటించాలి కానీ 20 కోట్ల రూపాయలు పచారి సరుకులు సప్లై చేసే కాంట్రాక్టర్కు మాత్రం నిబంధనలు వర్తించవా?అని దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఈవో, ఆలయ అధికారులు సమాధానం చెప్పాలని, మిమ్మల్ని చూస్తుంటే వడ్డించే వాడు మనవాడైతే మనం ఎక్కడ కూర్చుంటే ఏంటి ?అనే సామెత సరిగ్గా మీకు సరిపోతుందని, కెసిపి షుగర్ అందుబాటులో ఉంది కానీ అమ్మవారి ఆలయ కాంట్రాక్టర్కు మాత్రమే దొరక డం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.




జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900
జీ మెయిల్ – janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay
UPI id : janaswaram@ybl